TIMES OF VARTHA (21-08-2025)1_times of varha main (13-2).qxd 8/21/2025 9:36 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజుల దాసు

తెలంగాణ గురువారం, 21 - ఆగష్టు - 2025 సంపుటి : 16 సంచిక : 22 పేజీలు 08 వెల : 6/-




## యూరియా ఇచ్చే పార్టీకే మద్దతు

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారక రామారావు**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రైతులకు 2 లక్షల టన్నుల యూ రియాను ఇచ్చిన పార్టీకే ఉపరాష్ట్ర పతి ఎన్నికల్లో మద్దతు ఇస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారక రామారావు స్పష్టం చే శారు. తెలంగాణలో రెండు నెలలుగా దయనీయమైన పరిస్థితి నెలకొందని కేటీఆర్ అన్నారు. యూరియా కోసం రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం చేతకానితనం వల్ల ఇలాంటి పరిస్థితి దాపురించిందని విమర్శించారు. ఈ మేరకు ఆ యన బుధవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో మీడియాతో మాట్లాడారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల విషయంలో రెండు కూటమి పార్టీలు అభ్యర్థులను ప్రకటించాయని వెల్లడించారు. బీఆర్ఎస్ పార్టీ సర్వ స్వతంత్రమైన పార్టీ అని స్పష్టం చేశారు. తమకు ఢిల్లీలో బాస్‌లో లేరని, ఏ పార్టీ కూడా తమకు బాస్‌లు కారని, మాకు తెలంగాణ ప్రజలే బాస్‌లో తప్ప%ో%ఢిల్లీలో పెద్దలు, ఆదేశించే వారు ఎవరూ లేరని కేటీఆర్ తెలిపారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల విషయం లో మాకు ఏ పార్టీ, అభ్యర్థులు కానీ మమ్మల్ని సంప్రదించలేదని క్లారిటీ ఇచ్చారు. ఉపరాష్ట్రపతి ఎన్నిక జరుగుతోందని కేవలం మీడియాలో చూసేదాకా తెలియదన్నారు. ఎన్నికపై తమను ఎవరూ కూడా సంప్రదించలేదని, ఎన్నికకు ఇంకా సమయం ఉన్నందున బీఆర్ఎస్ నేతలు కలిసి ఆలోచించుకుని ఎన్నికల సమయానికి తమ వైఖరి ప్రకటిస్తామని స్పష్టం చేశారు. తాము ఎన్డీఏ కూటమిలో లేము..ఇండియా కూటమిలో లేమని కేటీఆర్ అన్నారు. ఎవరికి మద్దతు ఇవ్వాలనే దానిపై కూడా తమకు ఢిల్లీ నుంచి ఎలాంటి ఒత్తిడి లేదన్నారు. నరేంద్ర మోడీ, రాహుల్ గాంధీ తమకు బాస్‌లు కాదని, తెలంగాణ ప్రజల ఆకాంక్షలు, ఇక్కడి ప్రజల ప్రయోజనాలకు అనుగుణంగా మద్దతుపై నిర్ణయం తీసుకుంటామని, ప్రస్తుతానికి ఏ నిర్ణయం తీసుకోలేదని క్లారిటీ ఇచ్చారు. కాంగ్రెస్, బీజేపీ రెండు పార్టీలు రైతులను మోసం చేస్తున్నాయని కేటీఆర్ ఆరోపించారు. ఎరువుల బస్తాల కోసం రైతులు ఎన్నో అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో ఎప్పుడూ ఇలాంటి దుస్థితి రాలేదని గుర్తు చేశారు. వ్యవసాయ శాఖపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎలాంటి సమీక్ష చేయలేదని అన్నారు. ముందస్తు ప్రణాళిక లేకుండా పాలన సాగిస్తున్నారని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ నేతలపై కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యవసాయ శాఖతో ఇతర శాఖలకు సమన్వయం లేకుండా పోయిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క నిర్వాకం కారణంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. ఒక రైతు 3 బస్తాల యూరియా తీసుకుంటే నాన్-బెయిలబుల్ కేసు పెట్టారని విమర్శించారు. కాంగ్రెస్ నేతలు బ్లాక్ మార్కెట్‌లో యూరియా విక్రయిస్తున్నారని ఆరోపించారు. ఢిల్లీకి 51 సార్లు వెళ్లిన రేవంత్ రెడ్డి ఒక్క బస్తా యూరియా కూడా తీసుకు రాలేకపోయారని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి పెట్టిన అభ్యర్థి అయితే ఖచ్చితంగా వ్యతిరేకిస్తామని విమర్శించారు.

# లోక్‌సభలో మూడువివాదాస్పద బిల్లులు

- తీవ్రంగా వ్యతిరేకించిన ప్రతిపక్షాలు
- పీఎం, సీఎం, మంత్రుల ఉద్వాసన బిల్లులు జేపీసీకి
- సభలో అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య తోపులాట
- ప్రతిపక్ష మహిళ ఎంపీలను నెట్టేసిన కేంద్రమంత్రులు
- లోక్‌సభలో ఆన్‌లైన్ గేమింగ్, రాజ్యసభలో ఐఐఎం బిల్లులు ఆమోదం



న్యూఢిల్లీ : తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి వరుసగా 30 రోజుల పాటు నిర్బంధంలో ఉంటే 31వ రోజే పీఎం, సీఎం, మంత్రుల పదవులు పోయేలా వీలు కల్పించే మూడు రాజ్యాంగ సవరణ బిల్లులను లోక్‌సభలో ప్రవేశపెట్టే సమయంలో సభలో తీవ్ర గందరగోళం నెలకొన్నది. ఈ బిల్లులను ప్రనతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. దర్యాప్తు సంస్థలతో ప్రతిపక్షపాలిత రాష్ట్రాలను కూలదోసే కుట్రలో భాగంగానే ఈ బిల్లును మోడీ సర్కారు తీసుకొస్తున్నదని ఆరోపించాయి. అయితే ప్రతిపక్షాలు చేస్తున్న ఆందోళనల నడుమే కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ బిల్లులను సభలో ప్రవేశపెట్టారు. అనంతరం వీటిని జాయింట్ పార్లమెంటరీ కమిటీ(జేపీసీ)కి సిఫారసు చేస్తూ తీర్మానం చేశారు. వివాదాస్పద బిల్లును ప్రవేశపెట్టే సమయంలో అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య తోపులాట జరిగింది. ఈ నేపథ్యంలో రాజ్యాంగ వ్యతిరేక బిల్లులంటూ, అవి ప్రతిపక్షాలపై కక్షపూరిత చర్యలకు ఉద్దేశించినవని ప్రతిపక్ష సభ్యులు బిల్లు కాపీలను చించి విసిరేశారు. ఈ సమయంలో ప్రతిపక్ష పార్టీలకు చెందిన మహిళా ఎంపీలను కేంద్రమంత్రులు నెట్టేవేశారని తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) ఎంపీ కళ్యాణ్ బెనర్జీ విమర్శించారు. బుధవారం లోక్‌సభను స్పీకర్ ఓం బిర్లా ప్రారంభిస్తూ ప్రశ్నోత్తరాలు నిర్వహించేందుకు ప్రయత్నించారు. వెంటనే ప్రతిపక్ష సభ్యులు బీహార్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)ను వెనక్కి తీసుకోవాలని వెల్‌లోకి దూసుకెళ్లి, ప్లకార్డులు చేబూని ఆందోళన చేపట్టారు. దీంతో స్పీకర్ సభను మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా వేశారు. తిరిగి ప్రారంభమైన సభలోనూ ప్రతిపక్ష సభ్యులు తమ ఆందోళనను కొనసాగించారు. ప్రతిపక్ష సభ్యుల ఆందోళన మధ్యే కేంద్ర ఐటీ, సమాచార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఆన్‌లైన్ గేమింగ్ బిల్లును ప్రవేశపెట్టారు. అయితే సభను వెంటనే మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా వేశారు. అనంతరం తిరిగి ప్రారంభమైన సభలో ప్రతిపక్ష సభ్యులు వెల్‌లో తమ ఆందోళనను కొనసాగించారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రవేశపెట్టబోయే మూడు రాజ్యాంగ సవరణ బిల్లులకు వ్యతిరేకంగా నినాదాలతో హోరెత్తించారు. ప్రతిపక్షాల ఆందోళన మధ్యే అమిత్ షా కేంద్ర పాలిత ప్రాంతాల ప్రభుత్వ సవరణ బిల్లు, రాజ్యాంగ (130వ సవరణ) బిల్లు, జమ్మూ కాశ్మీర్ పునర్వ్యవస్థీకరణ సవరణ బిల్లులన ప్రవేశపెట్టారు. దీన్ని ప్రతిపక్ష సభ్యులు తీవ్రంగా వ్యతిరేకించారు. కాంగ్రెస్ నేతలు కెసి వేణుగోపాల్, మనీశ్ తివారీ, ఆరెస్పీ నేత ఎన్‌కె ప్రేమ్‌చంద్రన్, ఎంఐఎం నేత అసదుద్దీన్ ఒవైసి, ఎస్పీ ఎంపీ ధర్మేంద్ర యాదవ్ ఈ మూడు బిల్లులను ప్రవేశపెట్టడాన్ని వ్యతిరేకించారు. బిల్లులను జేపీసీ, లేదంటే సెలక్ట్ కమిటీకి పంపాలని సూచించారు.మరోవైపు ప్రతిపక్ష సభ్యులు వెల్‌లో ఆందోళన చేస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు హోరె త్తించారు. బిల్లుల కాపీలను చించివేసి, కాగితపు ముక్కలను విసిరేశారు. అనంతరం స్పీకర్ సభను మధ్యాహ్నం మూడు గంటలకు వాయిదా వేశారు. తిరిగి ప్రారంభమైన సభలోకి భారీగా మార్షల్స్‌ను దింపారు. అయితే ప్రతిపక్ష సభ్యుల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో కొంత మందిని మార్షల్స్‌ను వెనక్కి పంపించేశారు. ఈ నేపథ్యంలో అధికార, ప్రతిపక్ష సభ్యుల నినాదాలతో సభలో తీవ్రమైన గందరగోళం, ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కేంద్ర హోం మంత్రి అమిత్ షా సీటు ముందు ముగ్గురు మార్షల్స్‌ను పెట్టారు. ప్రతిపక్షాల ఆందోళన మధ్యే బిల్లులను ప్రవేశపెట్టి, మూజువాణి ఓటుతో ఆమోదించారు. అలాగే ఈ బిల్లులను కేంద్ర హోం మంత్రి అమిత్ షా జేపీసీకి సిఫారసు చేస్తూ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ సభలోని 21 మంది సభ్యులను లోక్‌సభ స్పీకర్ జేపీసీకి నామినేట్ చేయనున్నారు. రాజ్యసభలో 10 మంది సభ్యులను డిప్యూటీ చైర్మెన్ నామినేట్ చేయనున్నారు. సభలో ఉద్రిక్తతల నేపథ్యంలో సభను సాయంత్రం 5 గంటలకు వాయిదా వేశారు. తిరిగి ప్రారంభమైన సభలో ఆన్‌లైన్ గేమింగ్ బిల్లును ఆమోదించారు. మరోవైపు రాజ్యసభలోనూ ప్రతిపక్షాల ఆందోళన కొనసాగింది. బీహార్‌లో ఎస్ఐఆర్‌ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నినాదాల హోరెత్తించారు. దీంతో రాజ్యసభ కూడా వాయిదాల పర్వం తొక్కింది. అనంతరం ఐఐఎం బిల్లును మూజువాణి ఓటుతో ఆమోదించారు.

# మూసీ ప్రక్షాళనతో గోల్డ్‌సిటీ

**భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మాణం కొంతమందికి ఇష్టం లేదు**

**గోదావరి జలాలతో 365 రోజులు మూసీలో**

**నీరుండేలా రివర్ ఫ్రంట్ : సీఎం రేవంత్‌రెడ్డి**

**గచ్చిబౌలిలో జిల్లా రిజిస్ట్రార్, ఇంట్రిగ్రేటెడ్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలకు శంకుస్థాపన**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



"హైదరాబాద్ చారిత్రాత్మక నగరం.. అంతర్జాతీయ స్థాయిలో ఈ నగరం గుర్తింపు పొందడానికి ఆనాటి కులీకుతుబ్ షాహీ నుంచి ఈనాటి వరకు ఎంతోమంది కృషి చేశారు.. వారి కృషి వల్లే ప్రపంచ చిత్రపటంలో ఒక గొప్ప నగరంగా హైదరాబాద్‌కు కీర్తి ప్రతిష్టలు దక్కాయి" అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కొంత మంది అభివృద్ధిని అడ్డుకోవడానికి ప్రయత్నాలు చేస్తుంటారని, అలాంటి దొంగల పని పట్టాల్సి ఉందన్నారు. రంగారెడ్డి జిల్లా గచ్చిబౌలిలో జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం, ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు బుధవారం మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్ బాబుతో కలిసి సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇంటిగ్రేటెడ్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల నిర్మాణంతో రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. రాజీవ్ గాంధీ కృషి వల్లే దేశంలో ఐటీ రంగం అభివృద్ధి చెందిందని, తెలంగాణలోనూ హైటెక్ సిటీ అభివృద్ధికి ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం పునాది వేసిందని తెలిపారు. ప్రపంచంలో ప్రసిద్ధిగాంచిన కంపెనీలు ఇక్కడికి వచ్చాయంటే ఆనాటి ముఖ్యమంత్రుల దూరదృష్టే కారణమని చెప్పారు. మూసీ ప్రక్షాళన, భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మాణం కొంతమందికి ఇష్టం లేదని, ఆనాడు హైటెక్ సిటీ నిర్మాణాన్ని సైతం కొంతమంది అవహేళన చేశారని గుర్తు చేశారు. హైదరాబాద్ నగరానికి బెంగళూరు, చెన్నై లాంటి నగరాలతో కాదు పోటీ.. టోక్యో, న్యూయార్క్ లాంటి నగరాలతో పోటీపడుతుందని సీఎం అన్నారు. తెలంగాణ సమగ్ర అభివృద్ధికి 2047 ప్రణాళికను సిద్ధం చేస్తున్నామన్నారు. పాతబస్తీ.. అది ఓల్డ్ సిటీ కాదు ఒరిజినల్ సిటీ అని, మూసీ ప్రక్షాళనతో ఓల్డ్ సిటీకి పూర్వ వైభవాన్ని తీసుకొస్తామని చెప్పారు. గోదావరి జలాలను తీసుకొచ్చి 365 రోజులు మూసీలో నీరుండేలా రివర్ ఫ్రంట్ అభివృద్ధి చేస్తామని తెలిపారు. మధ్యతరగతి ప్రజల కోసం నగరంలో రాజీవ్ స్వగృహ భవనాలను నిర్మించాలని నిర్ణయించామని, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరగాలంటే నగర అభివృద్ధితో పాటు విస్తరణ జరగాలని అన్నారు. ఆదాయాన్ని ఇచ్చే రిజిస్ట్రేషన్ కార్యాలయాల రూపురేఖలు మార్చే ప్రయత్నం చేస్తూ, అన్ని సౌకర్యాలతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు నిర్మించబోతున్నామన్నారు. ఫైవ్‌స్టార్ హోటల్, ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు స్థాయిలో సౌకర్యాలతో సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాలు నిర్మిస్తామని, ప్రభుత్వానికి రూపాయి ఖర్చు లేకుండా కార్యాలయాలు నిర్మిస్తున్నామన్నారు. 2026 జూన్ 2.. రాష్ట్ర అవతరణ దినోత్సవం నాటికి 11 ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల నిర్మాణం పూర్తి చేయాలని మంత్రికి సూచిస్తున్నట్టు చెప్పారు. 2034 వరకు ప్రపంచమంతా హైదరాబాద్ నగరం వైపు చూస్తుందని, ఆ స్థాయిలో అభివృద్ధి చేసుకుందామని, నగర అభివృద్ధిని అడ్డుకునే వారు మనకు శత్రువే.. అలాంటి దొంగల పని పట్టాల్సింది మీరేనని సీఎం అన్నారు.పేద ప్రజల సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నామని, హైదరాబాద్ నగరాన్ని విశ్వనగరంగా అభివృద్ధి చేసి ప్రపంచంలో మొదటి స్థానంలో పెట్టేందుకు కృషి చేస్తున్నామని మంత్రులు అన్నారు.

## 'స్థానికత' ఆధారంగా ఉద్యోగులకు డిప్యూటేషన్లు!



**రెండు మూడేళ్ల పాటు పంపాలన్న ప్రతిపాదన**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఉద్యోగులకు సర్దుబాటు జీవో 317పై ఏర్పాటైన క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశమై పలు అంశాలకు సంబంధించి చర్చించింది. బుధవారం సచివాలయంలో కమిటీ చైర్మన్ దామోదర రాజనర్సింహ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా 317 జీఓకు సంబంధించిన ఉద్యోగ సమస్యలపై కమిటీ చర్చించింది. ఈ జీవోకు సంబంధించి ఇప్పటికే పరస్పర బదిలీలు, మెడికల్ గ్రౌండ్ బదిలీలు, భార్యాభర్తల(స్పౌజ్) కేసుల బదిలీలు పూర్తయ్యాయి. అయితే.. ఉద్యోగుల స్థానికతను ఆధారంగా చేసుకుని బదిలీలు చేపట్టాలని ఉద్యోగ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

ఈ అంశంపై కమిటీ అధికారుల నుంచి వివరాలు కోరింది. ఎలా చేస్తే బాగుంటుందన్న అంశంపై చర్చించింది. స్థానికత ఆధారంగా జిల్లా, జోనల్, మల్టీ జోనల్ ఉద్యోగులను రెండు మూడేళ్ల పాటు డిప్యూటేషన్‌పై పంపితే ఎలా ఉంటుందన్న చర్చ జరిగింది. ఈ ప్రతిపాదనను ఆలోచించాలని అధికారులను కమిటీ ఆదేశించింది. క్లియర్ వెకెన్సీలు ఉన్న చోటనే స్థానికత ఆధారంగా ఉద్యోగులకు డిప్యూటేషన్లు ఇవ్వాలన్న ప్రతిపాదనకు క్యాబినెట్ సబ్ కమిటీ సూత్రప్రాయంగా అంగీకరించింది. ఈమేరకు అధికారులు కార్యాచరణను చేపట్టాలని, వచ్చే సమావేశం నాటికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించింది.

TIMES OF VARTHA (21-08-2025)1_times of varha main (13-2).qxd 8/21/2025 9:36 AM Page 2

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం, 21-08-2025


## వినాయక చవితి వేడుకలు ప్రశాంతంగా నిర్వహించాలి

### బోధన్ రూరల్ సీఐ విజయ్ బాబు...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఈనెల 27నుంచి ప్రారంభం కానున్న వినాయక చవితి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని బోధన్ రూరల్ సీఐ విజయ్ బాబు, ఎడపల్లి ఎస్సైరమ పిలుపునిచ్చారు.బుధవారం ఎడపల్లి మండల కేంద్రంలోని ఒక ఫంక్షన్ హాల్‌లో జరిగిన శాంతి కమిటీ సమావేశంలో మండలంలోని గణేష్ మండపాల నిర్వాహకులు, గ్రామస్తులు, మత పెద్దలతో వారు సమావేశమయ్యారు.ఈసందర్భంగా సీఐ విజయ్ బాబు మాట్లాడుతూ... తొమ్మిది రోజులపాటు జరిగే గణేష్ ఉత్సవాలను నిర్వాహకులు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రాత్రి సమయాల్లో తప్పనిసరిగా మండపాల వద్ద ఉండాలని సూచించారు.అలాగే,మండపాలకు విద్యుత్ కనెక్షన్లు తీసుకోవడానికి విద్యుత్ శాఖ నుంచి తప్పనిసరిగా అనుమతి పొందాలని తెలిపారు.డీజే సౌండ్‌లకు ఎటువంటి అనుమతులు లేవని, నిబంధనలు అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ కలిసి ఉత్సవాలను జరుపుకోవాలని, శాంతిభద్రతలను కాపాడాలని సీఐ కోరారు.ఈ సూచనలను పాటిస్తూ వేడుకలను సంతోషంగా జరుపుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో యువకులు, పోలీసు సిబ్బందితో పాటు పలువురు పాల్గొన్నారు.

## నేడు ప్రపంచ వృద్ధుల దినోత్సవం





### కవి,లెక్చరర్ ఉమాశేషారావు వైద్య

టైమ్స్ ఆఫ్ వార్త- భిక్నూర్/కామారెడ్డి

నేడు ప్రపంచ వృద్ధుల దినోత్సవం. దీనిని ఇంగ్లీషులో సీనియర్ సిటిజెన్స్ డే అని పిలుస్తారు. వృద్ధుల సమస్యలపై అవగాహన కల్పించడం, సమాజానికి వారు చేసిన సేవలకు గౌరవం తెలపడం ఈ దినోత్సవ లక్ష్యం.

### వృద్ధుల కోసం చట్టాలు

భారత రాజ్యాంగంలోని 41వ నిబంధన ప్రకారం వృద్ధులకు సామాజిక భద్రత, ఆరోగ్య పరిరక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. పేరెంట్స్ అండ్ సీనియర్ సిటిజన్ యాక్ట్ - 2007లి ప్రకారం పిల్లలు వృద్ధులను పోషించడం చట్టబద్ధ కర్తవ్యం. 1999 జాతీయ వృద్ధుల పరిరక్షణ చట్టంలి ఆధారంగా ఆరోగ్యం, వసతి, ఆహారం కోసం మార్గదర్శకాలు రూపొందించారు.ఇందిరాగాంధీ నేషనల్ ఓల్డ్ ఏజ్ పెన్షన్ స్కీమ్ ద్వారా 60 ఏళ్లు పైబడిన వారికి నెలవారీ పెన్షన్ అందుతుంది. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా తమ విధానాల ప్రకారం పెన్షన్లు ఇస్తున్నాయి.

### వృద్ధుల నిరాదరణ పెరుగుతోంది

మాజీ అమెరికా అధ్యక్షుడు రోనాల్డ్ రిగన్ 1988లో ఈ దినోత్సవాన్ని ప్రారంభించారు. 1990 నుంచి ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటు న్నారు. కానీ మారుతున్న కాలంలో వృద్ధులపై నిరాదరణ పెరుగుతోందని కవి, లెక్చరర్ ఉమాశేషారావు ఆవేదన వ్యక్తం చేశారు. “ఆస్తులకే వారసత్వం కోసం పోటీ పడుతున్నారు. పెన్షన్ డబ్బుల కోసం హత్యలకు కూడా వెనుకాడటం లేదు. అనాధాశ్రమాల్లో చేరుస్తున్నారు. నైతిక విలువలు రోజు రోజుకు క్షీణిస్తున్నాయి,” అని ఆయన అన్నారు.

### వృద్ధులే సంస్కృతి వారసులు

“మన ఎదుగుదలకి కారణమైన వారిని విస్మరించడం ఏ మతం ఒప్పుకోదు. శ్రావణకుమారుడు వృద్ధ తల్లిదండ్రులను పల్లకిలో మోసాడు, శివాజీ తన తల్లి నుంచి స్ఫూర్తి పొందాడు. వృద్ధులు భారమని భావించకండి... వారసత్వం, సంస్కృతి వారధులుగా గుర్తించండి. లియద్భావం తద్భావతేలి ం నీవు వృద్ధుల పట్ల అనుసరించినదే నీకు జరుగుతుంది,” అని ఉమాశేషారావు స్పష్టం చేశారు.

### వృద్ధులకు సందేశం

“పిల్లలపై పూర్తిగా ఆధారపడకుండా వృద్ధాప్యంలోనూ తమకే తాముగా ఆర్థిక భద్రత కల్పించుకోవాలి. వృద్ధాశ్రమాలు పెరగడం గొప్పతనం కాదు, నైతిక విలువల క్షీణతకు సంకేతం,” అని ఆయన హితవు పలికారు.



## విద్యార్థులకు బెంచీలు, కుర్చీల వితరణ...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలంలోని వడ్డేపల్లి గ్రామంలో గల మండల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బుధవారం ఐడీబీఐ బ్యాంక్, లయన్స్ క్లబ్ ఆఫ్ ఎడపల్లి సంయుక్త ఆధ్వర్యంలో బెంచీలు, కుర్చీలు పంపిణీ చేశారు. పాఠశాల విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఐడీబీఐ బ్యాంక్, నిజామాబాద్ శాఖ ఆధ్వర్యంలో 20డ్యూయల్ డెస్క్‌లు, 3టేబుల్‌లను పాఠశాలకు అందజేశారు. అలాగే, లయన్స్ క్లబ్ ఆఫ్ ఎడపల్లి సభ్యులు నాలుగు కుర్చీలతో పాటు, విద్యార్థులకు ఫ్రూట్ జ్యూస్‌లను పంపిణీ చేశారు.పాఠశాల అభివృద్ధికి సహకరించిన దాతలకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐడీబీఐ బ్యాంక్ రీజినల్ మేనేజర్ వెంకటేష్,బ్రాంచ్ మేనేజర్ అరవింద్, మండల విద్యాశాఖ అధికారి గాల్లప్ప, పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు అర్చన, ఉపాధ్యాయులు సౌజన్య, ప్రవీణ్, లయన్స్ క్లబ్ సభ్యులు, విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## చలో ప్రజాభవన్ ను విజయవంతం చేయండి

### సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



సింగరేణి వ్యాప్తంగా వివిధ విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని, రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జిఓ నెంబర్ 22ను వెంటనే గెజిట్ చేసి, కాంట్రాక్టు కార్మికుల వేతనాలను పెంచాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 22న సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించూ ఛలో ప్రజా భవన్ కు కాంట్రాక్టు కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కార్మిక సంఘాల జేఏసీ నాయకులు కోరారు. బుధవారం జిల్లాలోని సింగరేణి శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్ఆర్పి ఓసిపిలో కాంట్రాక్టు కార్మికుల అడ్డాలో చలో ప్రజాభవన్ విజయవంతానికై జెఏసి నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జెఏసి నాయకులు, సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం (సిఐటియు) శ్రీరాంపూర్ డివిజన్ కార్యదర్శి గట్టు మహేందర్ మాట్లాడుతూ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్పొరేట్లు, బడా పెట్టుబడిదారుల అనుకూల విధానాలతో కార్మికుల బతుకులు దుర్భరంగా మారుతున్నాయని, చేసే పనులకు అనుగుణంగా కనీస వేతనా లు లేక కుటుంబాలను పోషించుకోలేక కార్మికులు సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గతంలో విడుదల చేసిన 5 జిఓ (21 నుండి 25 వరకు) లను గెజిట్ చేయకుండా గత కేసీఆర్ ప్రభుత్వం కాలయాపన చేస్తే, ఎన్నికల్లో గెలిపిస్తే నెల రోజుల్లో వేతనాలు పెంచుతామని అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం గడిచిపోయిన నేటికీ కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం కనీస వేతనాల జిఓ ల గెజిట్ జోలి ఎత్తకుండా, కార్మికుల నమ్మకాన్ని వమ్ము చేయడం దుర్మార్గమని ఆరోపించారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం జిఓ నెంబర్ 22ను వెంటనే గెజిట్ చేసి, కాంట్రాక్టు కార్మికుల వేతనాలను పెంచాలని డిమాండ్ చేశారు. వేతనాల పెంపుకై ఆగస్టు 22న ఛలో ప్రజాభవన్ కు పెద్ద ఎత్తున కార్మికులు కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బెల్ట్ క్లీనింగ్, రోడ్డు క్లీనింగ్ కాంట్రాక్టు పాల్గొన్నారు

## జైతాపూర్ మహాలక్ష్మి ఆలయానికి కొత్త ప్రహరీ గోడ నిర్మాణం...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని జైతాపూర్ గ్రామంలోని శ్రీ మహాలక్ష్మి ఆలయానికి కొత్త ప్రహరీ గోడ నిర్మాణానికి బుధవారం భూమి పూజ జరిగింది.ఈ నిర్మాణానికి ఇందూరు పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ తమ నిధుల నుంచి రూ. 3లక్షలు కేటాయించారు. భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కోల ఇంద్రకరణ్ హాజరయ్యారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఈ ప్రహరీ గోడ నిర్మాణం వలన ఆలయ భద్రత మరింత పటిష్టం అవుతుందని,భక్తులు కూడా మరింత ప్రశాంత వాతావరణంలో దర్శనం చేసుకోవచ్చని తెలిపారు.ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించిన ఎంపీ ధర్మపురి అరవింద్‌కు గ్రామస్తుల తరపున ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ నిర్మాణం త్వరలోనే పూర్తి చేయబడి ఆలయానికి కొత్త శోభను తీసుకువస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ ప్రధాన కార్యదర్శి గెంట శ్రీనివాస్, కార్యదర్శి రాకేష్ గౌడ్,ఆలయ కమిటీ సభ్యులు రాజశేఖర్, గంగారాజు,పి.రాజ్ కుమార్, చంద్రం, వై.రాజ్ కుమార్, భూమగౌడ్, శ్రీనివాస్ గౌడ్, నరేష్,మధుగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## బొగ్గు గని రిటైర్డ్ కార్మికులకు పెన్షన్ పెంచాలి

### సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా కు వినతిపత్రం

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



కోల్ ఇండియా, సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ పెంచాలని సిపిఐ, అనుబంధ సంఘాల నాయకులు కోరారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా గాజుల రామారాం లో నిర్వహిస్తున్న సిపిఐ నాలుగవ రాష్ట్ర మహాసభలకు విచ్చేసిన డి రాజా కు సిపిఐ, అనుబంధ సంఘాల నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కోల్ ఇండియా, సింగరేణి విశ్రాంతి ఉద్యోగులకు కోల్ మైన్స్ పెన్షన్ స్కీమ్ - 1998 ప్రకారం కనీస పెన్షన్ వెయ్యి రూపాయలు చెల్లిస్తున్నారని, పెన్షన్ పథకం ప్రవేశపెట్టి 27 సంవత్సరాలు గడిచిన కరువు భత్యంతో కూడిన పెన్షన్ చెల్లించకపోవడం బాధాకరమన్నారు. సిపిఐ ఆధ్వర్యంలో కోల్ మెన్స్ పెన్షన్ స్కీం - 1995 చట్టాన్ని సవరించి, బొగ్గు పెన్షనర్లు గౌరవప్రదమైన జీవితాన్ని కొనసాగించేందుకు కేంద్రంపై ఒత్తిడి తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణుమాధవ్, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఉప ప్రధాన కార్యదర్శులు మిర్యాల రంగయ్య, కే సారయ్య, కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, సలహాదారులు దమ్మలపాటి శేషయ్య, కే వీరస్వామి లు పాల్గొన్నారు.

## ఫోరెన్సిక్ విభాగం బలోపేతానికే మొబైల్ ఫోరెన్సిక్ వాహనం

### రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

### నూతన మొబైల్ ఫోరెన్సిక్ వాహనాన్ని ప్రారంభించిన సిపి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

నేరానికి సంబంధించి సంఘటన స్థలంలో నిందితులను గుర్తించడంతో పాటు సాక్ష్యాధారాలను సేకరించే ఫోరెన్సిక్ విభాగాన్ని మరింత బలోపేతం చేస్తూ, తెలంగాణ రాష్ట్ర ఫోరెన్సిక్ విభాగం రామగుండం పోలీస్ కమిషనరేట్ కు నూతనంగా మొబైల్ ఫోరెన్సిక్ వాహనాన్ని కేటాయించిందని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. గురువారం రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో మొబైల్ ఫోరెన్సిక్ వాహనాన్ని పచ్చ జెండా ఊపి, ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని, అత్యాధునిక పరికరాలతో రూపొందించబడిన ఈ మొబైల్ ఫోరెన్సిక్ వాహనాన్ని రామగుండం కమిషనరేట్ పోలీసులకు మరింత మెరుగైన సేవలందించనున్నదని తెలిపారు. ఇకపై ఎద్కైనా నేరం జరిగిన ప్రదేశానికి ఫోరెన్సిక్, ఫింగర్ ప్రింట్ అధికారులు, సిబ్బంది ఈ మొబైల్ ఫోరెన్సిక్ వాహనంలో చేరుకోని, సంఘటన జరిగిన స్థలం నుండి రక్తం మరకలు, వేలి ముద్రలతో ఇతర సాక్ష్యాదారాలను సేకరించి, ఈ మొబైల్ వాహనంలో ఏర్పాటు చేసిన ఆధునిక పరికరాలతో పరీక్షలను నిర్వహించి, సంబంధిత దర్యాప్తు అధికారికి ప్రాథమిక సాక్ష్యాధారాలను అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమములో స్పెషల్ బ్రాంచ్ ఏసిపి మల్లారెడ్డి, ఏఓ శ్రీనివాస్, ఏఆర్ ఏసిపి ప్రతాప్, మంచిర్యాల ఆర్ఎఫ్ఎస్ఎల్ అసిస్టెంట్ డైరెక్టర్ ఏ రాము, ఇన్స్పెక్టర్ లు రవీందర్, చంద్రశేఖర్ గౌడ్, ఆర్ఐ లు దామోదర్, మల్లేశం, ఆర్ ఎస్ఐ ప్రవీణ్ కుమార్, సిసి హరీష్ తో ఇతర పోలీస్, క్లూస్ టీమ్, ఆర్ఎఫ్ఎస్ఎల్ సిబ్బంది పాల్గొన్నారు.



since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
21-08-2025
3

# దెబ్బతిన్న రహదారుల పనులు త్వరగా చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

జిల్లాలో కురిసిన వర్షాల కారణంగా దెబ్బతిన్న రహదారుల పనులు త్వరగా చేపట్టి, పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలోని భీమారం మండలం పరిధిలో గల బూరుగుపల్లి నుండి దాంపూర్ కు వెళ్లే దారిలో గర్రెపల్లి సమీపంలో దెబ్బతిన్న రహదారిని మండల పరిషత్ అభివృద్ధి అధికారి మధుసూదన్, ఉప తహశీల్దార్ అంజమ్మ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, గత వారం రోజులుగా జిల్లాలో కురుస్తున్న వర్షాల కారణంగా దెబ్బతిన్న రహదారులను పరిశీలించి పనులు చేపట్టే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. వర్ష పరిస్థితుల నేపథ్యంలో ప్రజా రక్షణ దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, నది తీరాలకు ఎవరు వెళ్లకుండా పోలీసు శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రజా రక్షణ దిశగా అన్ని చర్యలు చేపడుతున్నామన్నారు.



అనంతరం మండల కేంద్రంలో కొనసాగుతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనులను పరిశీలించారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ, ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఇందులో భాగంగా స్థానిక ప్రజలకు మెరుగైన, వేగవంతమైన వైద్య సేవలు అందించేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అధికారులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. తదనంతరం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి, తరగతి గదులు, రిజిస్టర్లు, వంటశాల, మధ్యాహ్న భోజనం నాణ్యత, పరిసరాలను పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారంతో పాటు శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు, ఆహారం తయారీ సమయంలో శుభ్రత నిబంధనలు పాటించాలని, తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులు వినియోగించాలని సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అనంతరం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని జూనియర్ కళాశాల వరకు నవీకరించిన నేపథ్యంలో కొనసాగుతున్న ఇంటర్మీడియట్ అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించి, త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమాలలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అంతంపల్లి యుపిఎస్ పాఠశాల తనిఖీ

### మండల విద్యాధికారి రాజా గంగారెడ్డి..

**టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్**



భిక్కనూరు మండలంలోని అంతంపల్లి యుపిఎస్ పాఠశాలను మండల విద్యాధికారి రాజా గంగారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల,బేస్ లైన్ టెస్ట్ లో సాధించిన ప్రగతి ఉపాధ్యాయుల కార్యచరణ, రికార్డ్స్, నిర్వహణ, ఐదవ తరగతి విద్యార్థుల గణితం, తెలుగు విషయాలను యందు విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలించినైనది. ఉపాధ్యాయులకు మరియు విద్యార్థులకు తగినసూచనలు ఇచ్చారు. విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారం ఇవ్వాలని, మరియుఉపాధ్యాయులను సమయపాలన పాటించాలని ఎంఈఓ,సూచించారు

# పీఏసీఎస్ యూనియన్ జిల్లా కోశాధికారిగా మోహన్ గౌడ్

### పెద్ద మల్లారెడ్డి సీఈవో ఘన సన్మానం

**టైమ్స్ ఆఫ్ వార్త - భిక్కనూరు**



కామారెడ్డి జిల్లా పీఏసీఎస్ ఉద్యోగుల యూనియన్ జిల్లా కోశాధికారిగా ఎన్నికైన పెద్ద మల్లారెడ్డి సంఘం సీఈవో మోహన్ గౌడ్‌ను ఘనంగా సన్మానించారు. సంఘ పరిధిలోని సెంటర్ ఇన్‌చార్జ్‌లు అందరూ భిక్కనూరులోని కార్యాలయంలో మోహన్ గౌడ్‌కు సన్మానం నిర్వహించారు. "జిల్లా సంఘ నాయకులు నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటాను. యూనియన్ అభివృద్ధి కోసం కృషి చేస్తాను," అని మోహన్ గౌడ్ తెలిపారు. యూనియన్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# గోదావరి నది తీరానికి ఎవరు వెళ్లకుండా బందోబస్తు నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

గత వారం రోజుల నుండి జిల్లాలో కురుస్తున్న వర్షాల కారణంగా జిల్లాలోని వాగులు, గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో ఆయా ప్రాంతాలలోకి ఎవరు వెళ్లకుండా బందోబస్తు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో గల గోదావరి నది పరివాహక ప్రాంతాన్ని ఆయన జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య, మండల తహశీల్దార్ రఫతుల్లా, మంచిర్యాల టౌన్ సిఐ ప్రమోద్ రావు లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, భారీ వర్షాల నేపథ్యంలో ప్రజా రక్షణ దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ క్రమంలో ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, నది తీరాలకు ఎవరు వెళ్లకుండా పోలీసు శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో వరద పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, ప్రజల సంక్షేమం దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, లోతట్టు, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి, పునరావాసం కల్పించడం జరిగిందని తెలిపారు. తక్షణ సహాయం కోసం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, 24 గంటలు అందుబాటులో ఉంటున్నామని, అత్యవసర సేవలకు నిమిత్తం 90 మంది సభ్యులతో కూడిన 3 ఎస్డిఆర్ఎఫ్ బృందాలు, రక్షణ పరికరాలతో సిద్ధంగా ఉన్నాయన్నారు. అనంతరం మండల తహశీల్దార్ రఫతుల్లా, సిఐ ప్రమోద్ రావు, ఆర్ఎంఓ లు భీష్మ, శ్రీధర్ లతో కలిసి మాత శిశు ఆసుపత్రిలో వార్డులు, మందుల నిల్వలు, ఐసియు, పిల్లల వార్డు, పారిశుద్ధ్య నిర్వహణ అంశాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని



సూచించారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఆసుపత్రి లోని వార్డులు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, సిసి కెమెరాలతో పర్యవేక్షించి, అశుభ్రంగా చేసే వారిపై తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం కాలేజ్ రోడ్డులో కొనసాగుతున్న ప్రభుత్వ ఆసుపత్రి, పాత మంచిర్యాలలో నిర్మితమవుతున్న మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులను పరిశీలించారు. పనులు వేగవంతం చేసే విధంగా సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని, గుత్తేదారుల సమన్వయంతో త్వరితగతిన పనులు పూర్తి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమాలలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రపంచ దోమల దినోత్సవం

### బిక్కనూరులో అవగాహన ర్యాలీ



**టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్**

బిక్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. మండల వైద్యాధికారి డా. హేమీమా, డా. దివ్య నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. మలేరియా వ్యాధి అనోఫిలిస్ ఆడ దోమ కుట్టడం ద్వారా వ్యాపిస్తుందని శాస్త్రవేత్త రోనాల్డ్ రాస్ 1897 ఆగస్టు 20న కనుగొన్నారు. అప్పటి నుంచి ఈ దినాన్ని ప్రపంచవ్యాప్తంగా దోమల దినోత్సవంగా పాటిస్తున్నారు. ఆరోగ్య విస్తరణ అధికారి వెంకటరమణ, ఏఎన్ఎంలు, విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. "దోమలు పుట్టకుండా, దోమ కుట్టకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటేనే ఆరోగ్యంగా ఉంటాం," అని అధికారులు సూచించారు.

# రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**

దేశ ప్రజల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన గొప్ప నాయకుడు దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని, దేశానికి ఎనలేని సేవలు చేసిన ఆయన సేవలు చిరస్మరణీయమని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, నాయకులు సొత్కు సుదర్శన్, మంది తిరుమల్ రెడ్డి, పుల్లూరి లక్ష్మణ్, పైడిమల్ల నర్సింగ్ లు తెలిపారు. బుధవారం పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం బి వన్ క్వార్టర్ నందు రాజీవ్ గాంధీ 81వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించి, అనంతరం కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టి వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, దేశంలో 18 సంవత్సరాలు వయస్సు నిండిన యువతకు ఓటు హక్కు కల్పించడం, దేశంలో ఐటీ రంగాన్ని ప్రవేశపెట్టడం,బ్యాంకులను జాతీయం చేసిన ఘనత రాజీవ్ గాంధీకి దక్కుతుందని కొనియాడారు.దేశంలో పేద ప్రజలు ఉండదనే ఉద్దేశ్యంతో గరీభ్ హటావో నినాదంతో పేద ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టారని తెలిపారు. వారి కుటుంబం ఎల్లప్పుడూ పేద ప్రజల కోసం పాటుపడే కుటుంబం అని తెలిపారు. రానున్న రోజుల్లో దేశానికి రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. ప్రతి ఒక్కరూ రాజీవ్ గాంధీ ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు



ఎండి జమీల్, కనకం రాజు, ఎండి సుకూర్, బూడిద శంకర్, సొత్కు ఉదయ్, బుర్ర ఆంజనేయులు, మహంత్ అర్జున్, బండి శంకర్ గౌడ్, ఎండి చోటే మియా, రాయబారపు కిరణ్, సట్ల సంతోష్, మంతెన భూమయ్య, సుద్దాల రాజ్ కుమార్, వేముల శ్రీనివాస్, దుర్గం ప్రభాకర్, ఎండి షరీఫ్, సోదరి తిరుపతి, సురేందర్, రాజేష్, గణేష్, లక్ష్మణ్, మల్లేష్, కిరణ్, సతీష్, సాయి, దేవేందర్, అరుణ్ లు పాల్గొన్నారు.

# ఎడపల్లిలో అక్రమ ఇసుక వాహనాల పట్టివేత

**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**



ఎడపల్లి మండలం మీదుగా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ఆరు వాహనాలను పోలీసులు పట్టుకున్నారు. బుధవారం ఎలాంటి అనుమతులు లేకుండా బోధన్ నుండి నిజామాబాద్ వైపు ఇసుకను తరలిస్తున్నారన్న పక్కా సమాచారం మేరకు ఎడపల్లి ఎస్సై ముత్యాల రమ తన సిబ్బందితో కలిసి తనిఖీలు చేపట్టారు.ఈ తనిఖీల్లో 5ఆటోలు,ఒక బొలెరో వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.వాహనాలకు సంబంధించి ఎలాంటి పత్రాలు లేకపోవడంతో,పోలీసులు ఆరు వాహనాలపై కేసు నమోదు చేసి వాటిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎస్సై ముత్యాల రమ హెచ్చరించారు.ఈ దాడులు భవిష్యత్తులో అక్రమ ఇసుక రవాణాను అరికట్టడంలో సహాయపడతాయని పోలీసులు తెలిపారు.



# ఘనంగా మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ పుట్టినరోజు వేడుకలు..



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త**

చిన్న గూడూరు మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే డి ఎస్ రెడ్యానాయక్ జన్మదిన వేడుక సందర్భంగా మండల కేంద్రంలో మండల పార్టీ యూత్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేయడం జరిగింది. అనంతరం మాజీ ఎమ్మెల్యే ఇంటి వద్ద జరిగిన పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని బొకే ఇచ్చి శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శ్రీ డిఎస్ రామ్ సింగ్ నాయక్. మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు మంగపతి రావు . కేసముద్రం మాజీ డైరెక్టర్ బంటు ఉపేందర్ మండల ప్రధాన కార్యదర్శి . మండల నాయకులు వల్లూరి చెన్నారెడ్డి యూత్ అధ్యక్షులు దుండి మురళి కేసముద్రం మాజీ డైరెక్టర్ శ్రీరాములు . గ్రామ శాఖ అధ్యక్షులు గండి ఉప్పలయ్య . సీనియర్ నాయకులు కొమురెల్లి మండల నాయకులు చెక్కల శ్రీనివాస్ శ్రీనివాస్ రెడ్డి . మంగ్యా నాయక్ యాదగిరి సోషల్ మీడియా అధ్యక్షులు బాధావత్ సురేష్ జోసఫ్ . 10 గ్రామాల శాఖ అధ్యక్షులు మాజీ సర్పంచ్లు మాజీ వార్డ్ సభ్యులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# 108 అంబులెన్స్‌ను తనిఖీ చేసిన మండల వైద్యాధికారి హేమీమా

**టైమ్స్ ఆఫ్ వార్త-భిక్కనూర్**



భిక్కనూర్ ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో 108 అంబులెన్స్‌ను మండల వైద్యాధికారి హేమీమా తనిఖీ చేశారు. అంబులెన్స్ లో ఉన్న సౌకర్యాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆమె మాట్లాడుతూ.. అంబులెన్స్ లో అత్యవసర పరిస్థితుల్లో, ఉపయోగించే ఆక్సిజన్ సిలిండర్, ప్రథమ చికిత్స పరికరాలను అందుబాటులో ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తానాధికారి వెంకట్ రమణ ,సిబ్బంది పాల్గొన్నారు

# ఘనంగామాజీ ప్రధానిరాజీవ్ గాంధీ జయంతి

**టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్**

బిక్కనూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్ర కరణ్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, ఆధ్వర్యంలో జయంతి ఘనంగా బుధవారం జరుపుకున్నారు. ఆయన ప్రధానిగా చేసిన సేవలను ఆయన అడుగుజాడల్లో దేశం మరింత అభివృద్ధి చెందాలని ఈ కార్యక్రమంలోపట్టణ అధ్యక్షుడు అందదయాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్, నరసింహారెడ్డి, మోహన్ రెడ్డి, గంగాల భూమయ్య, విజయ్ గౌడ్, మద్దూరి రవి, తుడుము సంజీవన్, మల్లేశం, కోటాని స్వామి, నర్మల రామచంద్రం, భారీ సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు పూలమాలలువేసి నివాళులర్పించారు



since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
21-08-2025


# శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రులు జరుపుకోవాలి

**మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



ప్రజలందరూ శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రులు జరుపుకోవాలని మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ కే శశిధర్ రెడ్డి బుధవారం ప్రకటనలో తెలిపారు. గణేష్ మండపాలను ఆన్లైన్లో నమోదు విధానాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. రాష్ట్ర పోలీసు వెబ్సైట్లో గణేష్ విగ్రహాల ఏర్పాటు ఊరేగింపు, అనుమతి కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇది కేవలం మండపం నిర్వహణ, మండపానికి సంబంధించిన సమాచారం కొరకు మాత్రమే అని, ఈ సమాచారంతో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, భద్రత, బందోబస్తు ఏర్పాటు చేయడానికి పోలీసులకు సులువుగా ఉంటుందన్నారు. పోలీస్ శాఖ ఆన్లైన్ ద్వారానే అనుమతి మంజూరు చేయడం జరుగుతుందని, ఆ తర్వాతనే వినాయక మండపాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఆన్లైన్లో దరఖాస్తు కొరకు https://policeportal.tspolice.gov.in లింకును క్లిక్ చేసి, అందులో దరఖాస్తుదారుని వివరాలు, విగ్రహం ఏర్పాటు చేస్తున్న ప్రదేశం, అది ఏ పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తుంది, విగ్రహం ఎత్తు, విగ్రహం ఏర్పాటు చేస్తున్న మండపం ఎత్తు, కమిటీ సభ్యుల పేర్లు, వారి ఫోన్ నెంబర్లు, విగ్రహం ప్రతిష్టించే రోజు, నిమజ్జనం చేసే తేదీ, సమయం, ప్రదేశం, ఆ ప్రదేశానికి ఏ వాహనంలో చేరుకుంటున్నారు, అదేవిధంగా మండపం నిర్వాహకులు, గణపతి కమిటీ సభ్యులు, వాలంటీర్ల వివరాలు, ఫోన్ నెంబర్లు పూర్తిగా నమోదు చేయాలని సూచించారు. గణేష్ మండపాల పూర్తి బాధ్యత మండపాల నిర్వాహకులదే అని స్పష్టం చేశారు. మండపాలకు వినియోగించే విద్యుత్తును సంబంధిత శాఖ అనుమతితో తీసుకోవాలని, దీంతో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా నివారించడానికి వీలవుతుందని తెలిపారు. వినాయక విగ్రహాలు తీసుకు వచ్చేటప్పుడు అదేవిధంగా నిమజ్జనానికి తీసుకు వెళ్తున్నప్పుడు విద్యుత్ తీగలను గమనిస్తూ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. ప్రతి మండపం వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, నిర్దేశించిన సమయానికి నిమజ్జనం పూర్తి చేయాలన్నారు. గణేష్ మండపాలు ప్రజా రవాణాకు, ఎమర్జెన్సీ వాహనాలకు, ట్రాఫిక్ కు ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మండపం ఏర్పాటుచేస్తే స్థలం కోసం సంబంధించి శాఖలచే అనుమతి తీసుకోవాలని, స్థలం యజమాని అనుమతి తీసుకోవాలన్నారు. గణేష్ మండపాల నిర్వాహకులు వారి మండపాల కమిటీ వివరాలు, మండపాల బాధ్యత వహించే వారి వివరాలు, ఫోన్ నెంబర్లను మండపంలో ఏర్పాటు చేయాలని సూచించారు. సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు స్పీకర్లు వినియోగించకూడదని సూచించారు. మండపాల్లో, శోభయాత్ర సందర్భంగా ఎట్టి పరిస్థితులను డీజే ఏర్పాటు చేయరాదని తెలిపారు. గణేష్ మండపంలో 24 గంటలు ఇద్దరు వాలంటరీ లు ఉండే విధంగా నిర్వాహకులు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. గణేష్ మండపాలకు వచ్చే భక్తుల సందర్శనలను దృష్టిలో ఉంచుకొని మండపాలలో భక్తుల కోసం క్యూ లైన్ లను ఏర్పాటు చేయడంతో పాటు వాలంటీర్లను నియమించాలన్నారు. గణేశ మండపాల వద్ద ఎప్పుడైనా అగ్నిప్రమాద సంభవించినప్పుడు ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా దగ్గర్లో రెండు బకెట్ల నీళ్లు, రెండు బస్తాల ఇసుక, యాంటీ ఫైర్ ఎక్స్టింగ్విషర్ (ఆంటీ ఫర్ ఎక్విప్మెంట్)ఏర్పాటు చేసుకోవాలన్నారు. గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం, పేకాట ఆడటం, అసభ్యకరమైన నృత్యాల ఏర్పాటు, అన్య మతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు చేయడం, పాటలు పాడడం, పూర్తిగా నిషేధమని తెలిపారు. విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలని, పోలీస్ అధికారుల తనిఖీకి వచ్చినప్పుడు అందులో రాసి సంతకం చేస్తారన్నారు. మండపాల వద్ద ఏదైనా అనుమానాస్పదంగా బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు, వస్తువులు, వ్యక్తులు కనిపించిన తక్షణమే డయల్ 100, స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎలాంటి పుకార్లు, వదంతులు నమ్మకూడదని, ఎవరికైనా ఎలాంటి సందేహం ఉన్న డయల్ 100, స్థానిక పోలీసులకు సమాచారం అందించాలన్నారు. పోలీసులకు సహకరిస్తూ, ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా, వినాయక నవరాత్రులు, శోభాయాత్ర పూర్తి చేయాలని తెలిపారు.

## పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలి

**బెల్లంపల్లి రూరల్ సిఐ హనుక్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



ప్రజలందరూ కలిసిమెలిసి ఐక్యమత్యంగా ఏ పండుగలు వచ్చిన కులమత బేధం లేకుండా శాంతియుతంగా జరుపుకోవాలని బెల్లంపల్లి రూరల్ సిఐ హనుక్ తెలిపారు. జిల్లాలోని బెల్లంపల్లి 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం శాంతి కమిటీ సమావేశాన్ని నిర్వహించగా, ఈ కార్యక్రమానికి బెల్లంపల్లి రూరల్ సీఐ హనుక్ ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభ నేపథ్యంలో ముందస్తుగా ముస్లిం సోదరులు ,హిందూ ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి ఈ శాంతి కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వినాయక చవితి ఉత్సవాలు ముగిసేంతవరకు ప్రతి ఒక్కరు పోలీసుల సూచనలు పాటిస్తూ, ఎలాంటి అల్లర్లకు పాల్పడకుండా, ప్రశాంత వాతావరణంలో పండగలు జరుపుకోవాలని సూచించారు. వినాయక చవితి విగ్రహాలు పెట్టేవారు దారికి అడ్డంగా పెట్టకూడదని, అలాగే సౌండ్ సిస్టం ను పోలీసుల అనుమతి తీసుకొని, నిర్దేశించిన సమయంలో భక్తి పాటలు పెట్టుకోవాలని, అదేవిధంగా మసీదులు ప్రార్థన సమయంలో ఒకరికొకరు పోటీ పడకుండా సహకరించుకుంటూ, ఆ సమయంలో చూసి సౌండ్ సిస్టం తగ్గించుకునే ప్రయత్నం చేయాలన్నారు. అదేవిధంగా ప్రతి మండపం వద్ద సంబంధిత వాలంటీర్లు ఎప్పటికీ అందుబాటులో ఉండాలని, ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించకుండా చూడాల్సిన బాధ్యత వారిపై ఉందని తెలిపారు. ప్రతి రోజు పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు .ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి 2 టౌన్ ఎస్ఐ కిరణ్ కుమార్, ముస్లిం మత పెద్దలు, హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు, మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు బిజెపి దే

**బిజెపి రాష్ట్ర నాయకుడు రఘునాథ్ వెరబెల్లి**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



రాష్ట్రంలో త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచేది బీజేపీ పార్టీయే అని బిజెపి రాష్ట్ర నాయకుడు రఘునాథ్ వెరబెల్లి తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలు త్వరలో జరగనున్న నేపథ్యంలో బుధవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని బిజెపి జిల్లా కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షులు, సీనియర్ నాయకులతో సమావేశం నిర్వహించగా, ఈకార్యక్రమానికి పార్టీ రాష్ట్ర నాయకుడు రఘునాథ్ వెరబెల్లి ముఖ్యఅతిథిగా హాజరై, దిశనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. రైతుల కోసం యూరియా సబ్సిడీ, కిసాన్ సమ్మాన్ నిధి పథకంతో రైతులకు సహకారం అందిస్తున్నారని వివరించారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చిన బీజేపీ అభ్యర్థులను గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యకర్తలు ఇప్పటి నుండే బూత్ స్థాయిలో పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కొయ్యల ఎమాజీ, అరుముల్ల పోషం, దుర్గం అశోక్, పట్టి వెంకట కృష్ణ, బియ్యాల సతీష్ రావు, ఎనగందుల కృష్ణ మూర్తి, పులగం తిరుపతి, రమణ రావు లు పాల్గొన్నారు.

## జగన్నాథ్ రాటి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారి బాలాజీ గిఫ్ట్ సెంటర్ నిర్వాహకుడి తండ్రి జగన్నాథ రాఠి బుధవారం అకాల మరణం చెందాడు. పట్టణంలో చెన్నూరు మాజీ ఎమ్మెల్యే మాజీ ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు, జగన్నాథ రాఠి పార్థివదేహాన్ని సందర్శించి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, ఆయన మృతికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.

## ఉద్యోగులందరు నిబద్ధతతో పని చేయాలి

**ఏరియా ఇంచార్జ్ జిఎం విజయ్ ప్రసాద్**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-




సింగరేణి ఉద్యోగులందరూ నిబద్ధతతో వారికి కేటాయించిన పనులను నిర్వర్తించాలని మల్టీ డిపార్ట్మెంటల్ కమిటీ చైర్మన్,ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ ఆర్ విజయ్ ప్రసాద్ తెలిపారు. సింగరేణి సిఎండి బలరాం ఆదేశాల మేరకు సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తున్న మల్టీ డిపార్ట్మెంట్ సమావేశాలలో భాగంగా బుధవారం ఏరియాలోని కేకే 5 గని, ఏరియా వర్క్ షాప్ లో మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కంపెనీ ఉత్పత్తి ఉత్పాదకత లక్ష్యాలను, సాధించిన విషయాలను, భూగర్భ, ఓపెన్ కాస్ట్ గనులలో యంత్రాల వినియోగం, సింగరేణి అమలు చేస్తున్న సంక్షేమం,ఫైనాన్స్ తదితర విషయాలను కార్మికులకు విపులంగా వివరించారు. అదేవిధంగా కంపెనీ భవిష్యత్ ప్రణాళికలు, కంపెనీకి ముందున్న సవాళ్లు, కంపెనీ లక్ష్యాలు, సాధించాల్సిన పనులను సైతం చర్చించారు.ఈసందర్భంగా ఏరియా ఇంచార్జ్ జిఎం విజయ్ ప్రసాద్ మాట్లాడుతూ, సింగరేణి ఉద్యోగులందరు కంపెనీ సూచించిన సలహాలు సూచనలు పాటించడం వల్ల సంస్థ ఉత్పత్తి ఉత్పాదకత పెరుగుతుందని తెలిపారు.అదేవిధంగా ఉద్యోగులందరూ తమ పని తీరును మెరుగుపరచడం వలన ఉత్పత్తి లక్ష్యాలను చేరుకోవడం సులువుతుందన్నారు. ఈ సందర్భంగా సంస్థ ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుదలకు మంచి సలహాలు ఇచ్చిన ఉద్యోగులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్టీ డిపార్ట్మెంటల్ కమిటీ సభ్యులు డిజిఎం ఎఫ్ అండ్ ఏ ఆర్విఎస్ఆర్కే ప్రసాద్, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఐఈడి ఎస్ఈ కే కిరణ్ కుమార్, కేకే గ్రూప్ ఏజెంట్ రాంబాబు, గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసి బ్రాంచ్ అసిస్టెంట్ కార్యదర్శి కంది శ్రీనివాస్, గ్రూప్ ఇంజనీర్ రాంప్రసాద్, కేకే 5 గని మేనేజర్ శంభూనాథ్ పాండే, రక్షణ అధికారి రమేష్, సంక్షేమ అధికారి రవళి, ఏరియా వర్క్ షాప్ ఇంచార్జ్ డిజిఎం ఈ అండ్ ఎం ధూప్ సింగ్, ఈఈ లు డి సదానందం, శంకర్ మూర్తి, శశిధర్, అధికారులు, ఉద్యోగులు, నాయకులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ ఎదుట పాత నేరస్తుల బైండోవర్

**బెల్లంపల్లి 2 టౌన్ ఎస్ఐ సిహెచ్ కిరణ్ కుమార్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-




జిల్లాలోని బెల్లంపల్లి 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో కొంతమంది పాత నేరస్తులను బుధవారం బెల్లంపల్లి మండల కేంద్రంలో మండల తహశీల్దార్ ముందు బైండోవర్ చేయించడం జరిగిందని బెల్లంపల్లి 2 టౌన్ ఎస్ఐ సిహెచ్ కిరణ్ కుమార్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత సంవత్సరం వినాయక నిమజ్జనం సందర్భంగా గొడవలకు కారణమై, కేసులు అయిన వారిని స్థానిక పోలీస్ స్టేషన్ కు పిలిపించి, కౌన్సిలింగ్ ఇచ్చి, మరొక సారి అలా చేయకుండా మండల తహశీల్దార్ ఎదుట బైండ్ ఓవర్ చేయడం జరిగిందన్నారు. ఈ నెల చివరిలో గణేష్ ఉత్సవాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో వారికి ముందస్తు కౌన్సిలింగ్ ఇవ్వడంతో పాటు ఈ సంవత్సరం గణేష్ నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా ఎలాంటి గొడవలకు పాల్పడకుండా, శాంతి యుతంగా పండుగ వేడుకలను నిర్వహించుకోవాలని సూచించడం జరిగిందని తెలిపారు. పోలీసుల సూచనలు ప్రతి ఒక్కరూ పాటించాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా, ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆగస్టు 22న మినీ జాబ్ మేళా

**జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని మిమ్స్ డిగ్రీ కళాశాలలో ఆగస్టు 22న మినీ జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ బుధవారం ప్రకటనలో తెలిపారు. మంచిర్యాల ప్రాంతంలోని శ్రీ ఆర్యవర్త ఇన్ఫోటెక్ సంస్థలో 100 ఎక్స్ఎంఎల్, ఈపియుబి ప్రోగ్రామర్ పోస్టుల భర్తీ కొరకు 18 నుండి 30 సంవత్సరాల వయస్సు, ఏదేని డిగ్రీ కలిగిన పురుషులు,మహిళ అభ్యర్థులు తమ దరఖాస్తు, విద్యార్హత ధ్రువపత్రాలతో సకాలంలో మినీ జాబ్ మేళాకు హాజరుకావాలని సూచించారు. ఇతర వివరాలకు 9949084387, 9110368501,7702284181, 9963452486 నెంబర్లలో సంప్రదించవచ్చునని తెలిపారు. ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## పిడిఎస్యూ రాజకీయ శిక్షణ తరగతులు వాయిదా

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్యూ) ఆధ్వర్యంలో ఆగస్టు 23, 24న నిర్వహించ తలపెట్టిన రాష్ట్రస్థాయి రాజకీయ శిక్షణ తరగతులను వాయిదా వేయడం జరిగిందని పిడిఎస్యూ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్వి శ్రీకాంత్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి నాగరాజు, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చరణ్, శ్రీకాంత్ లు బుధవారం సంయుక్త ప్రకటన తెలిపారు. ఆగస్టు 23, 24న నిర్వహించ తలపెట్టిన రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులను కొన్ని అనివార్య కారణాల రీత్యా ఆగస్టు 30,31 లకు వాయిదా వేయడం జరిగిందని, అన్ని వర్గాల ప్రజలు, విద్యార్థులు గమనించాలని కోరారు. ఆగస్టు 30, 31న జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో యధావిధిగా రాజకీయ శిక్షణలో తరగతులు నిర్వహించడం జరుగుతుందని స్పష్టం చేశారు.

## ఎమ్మెల్యే పాల్వాయి హరీష్కు సంఘీభావం తెలిపిన జిల్లా బిజెపి నేతలు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో జిఓ నెంబర్ 49ని రద్దు చేయాలని, పోడు భూముల సమస్యలు పరిష్కార డిమాండ్ చేస్తూ సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలో గల తన నివాసంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న సత్యాగ్రహ దీక్షకు జిల్లాకు చెందిన బిజెపి రాష్ట్ర నాయకుడు రఘునాథ్ వెరబెల్లి, జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్, జిల్లా నాయకులు సంఘీభావం తెలిపారు. బుధవారం కాగజ్ నగర్ లోని ఎమ్మెల్యే నివాసంలో హరీష్ బాబును నిర్వహిస్తున్న సత్యాగ్రహ దీక్షకు మద్దతు తెలుపుతూ, ఆయనను పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకుడు వెరబెల్లి రఘునాథ్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జిఓ నెంబర్ 49ని పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పోడు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు.

## తేనెటీగల పెంపకంపై ఉచిత శిక్షణనకు చివరి అవకాశం

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

సింగరేణి ఆధ్వర్యంలో యువతీ, యువకులకు తేనెటీగల పెంపకంపై ఉచిత శిక్షణ కోసం దరఖాస్తు చేసుకోనేందుకు చివరి సారిగా మరో అవకాశం ఇస్తున్నట్లు సింగరేణి బెల్లంపల్లి ఏరియా జిఎం ఎం విజయభాస్కర్ రెడ్డి బుధవారం ప్రకటనలో తెలిపారు. సింగరేణి పరిసర ప్రాంతాల నిరుద్యోగులు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు సింగరేణి సంస్థ ఉచిత శిక్షణ ఇవ్వనుందని తెలిపారు. బెల్లంపల్లి ఏరియా పరిసర ప్రాంత సింగరేణి సేవా సమితి సభ్యులు, స్వశక్తి సంఘాల మహిళలు, నిరుద్యోగ యువతీ, యువకులు శిక్షణ పొందేందుకు అర్హులని అన్నారు. తేనెటీగల పెంపకం పట్ల శిక్షణ తీసుకునేందుకు ఆసక్తి ఉన్న వారు ఆగస్టు 25 లోపు జిల్లాలోని గోలేటి లోని జనరల్ మేనేజర్ కార్యాలయం పర్సనల్ డిపార్ట్మెంట్ లో లిఖిత పూర్వక దరఖాస్తులను అందిచాలని సూచించారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 9951214116 ను సంప్రదించాలని తెలిపారు.

## డీజేలకు అనుమతి లేదు

**రామకృష్ణాపూర్ ఎస్ఐ జి రాజశేఖర్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-




జిల్లాలోని రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వినాయక చవితి పండుగను పురస్కరించుకొని గణేష్ నవరాత్రి వేడుకలు ముగిసే వరకు డిజిటల్ సౌండ్ సిస్టం (డీజే) లకు అనుమతి లేదని రామకృష్ణాపూర్ ఎస్ఐ జి రాజశేఖర్ తెలిపారు. బుధవారం పోలీస్ స్టేషన్ ఆవరణంలో రామకృష్ణాపూర్ పట్టణంలోని డీజే నిర్వాహకులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజశేఖర్ మాట్లాడుతూ, ఆగస్టు మాసం చివరలో రానున్న వినాయక చవితి పండుగను పురస్కరించుకొని వినాయకుని విగ్రహాల ప్రతిష్ట రోజు నుండి నిమజ్జనం పూర్తయ్యే వరకు భక్తులందరూ శాంతియుతంగా, ప్రశాంతమైన వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని సూచించారు. వినాయక చవితి పండుగకు మండపాల వద్ద నిమజ్జన సమయంలో ఊరేగింపులో డీజే లకు అనుమతి లేదని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లో వినాయక మండపం నిమజ్జనం ఊరేగింపు లలో డీజే లు పెట్టవద్దన్నారు. ఎవరైనా ఉత్తర్వులు అతిక్రమించి, డీజే లు పెట్టినట్లయితే వారి పైన చట్టరీత్య చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణంలో డీజే నిర్వాహకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

TIMES OF VARTHA (21-08-2025)1_times of varha main (13-2).qxd 8/21/2025 9:36 AM Page 5



# గర్భిణి మృతి కేసులో ఏడుగురు అరెస్ట్

### సూర్యాపేటలో డీఎస్పీ ప్రసన్నకుమార్ వెల్లడి

టైమ్స్ అఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



తుంగతుర్తి పట్టణంలో గర్భిణీ మహిళ మృతి కేసులో ఏడు మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. ముందస్తు లింగ నిర్ధారణ పరీక్షలు చేసి అక్రమ అబార్షన్ నిర్వహించిన ఈ కేసులో భర్త, ఇద్దరు ఆర్ఎంపీలు, స్కానింగ్ నిర్వహించిన వారితో సహా మొత్తం ఏడుగురిని అదుపులోకి తీసుకున్నట్లు సూర్యాపేట డీఎస్పీ ప్రసన్నకుమార్ తెలిపారు. డీఎస్పీ మీడియా సమావేశంలో మాట్లాడుతూ"లింగ నిర్ధారణ పరీక్ష చేయడం చట్టవిరుద్ధం. అర్హత లేకుండా వైద్యం చేయడం కూడా నేరం. వైద్య చట్టాలు, ప్రీ కన్‌సెప్షన్ అండ్ ప్రీ నేటల్ దయగ్నస్టిక్స్ టెక్నిక్స్ యాక్ట్ ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం" అని హెచ్చరించారు. కేసు వివరాలు: గోరంట్ల గ్రామానికి చెందిన బోయగల శ్రీను (33) తన భార్య విజిత మూడోసారి గర్భం దాల్చిన సమయంలో ఖమ్మంలో లింగ నిర్ధారణ పరీక్ష చేయించాడు. గర్భంలో ఆడబిడ్డ ఉన్నట్లు తేలడంతో తుంగతుర్తి సాయి బాలాజీ హాస్పిటల్‌లో ఆర్ఎంపీ డాక్టర్ బండి శ్రీనివాస్ (47), పానుగంటి సతీష్ (39) సహకారంతో ఐదో నెల గర్భాన్ని అబార్షన్ చేశారు. ఈ క్రమంలో విజితకు అధిక రక్తస్రావం జరగడంతో ఖమ్మంకు తరలించేలోపే మృతి చెందింది. దర్యాప్తులో, ఖమ్మంలో ల్యాబ్ టెక్నీషియన్ సంపేట అశోక్ (A3), స్కానింగ్ పరికరం సమకూర్చిన పులి వీరభద్ర రావు (A4), నర్సు తుమ్మ చర్ల అరుణ (A5), కల్పనా క్లినిక్ నిర్వాహకురాలు పోలంపల్లి కల్పన (A6) లు ఈ నేరంలో భాగస్వాములని పోలీసులు గుర్తించారు. నేరం సంఖ్య 108/25 ప్రకారం భారతీయ న్యాయసంహితతో పాటు మెడికల్ టర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ యాక్ట్, ప్రీ నేటల్ దయగ్నస్టిక్ టెక్నిక్స్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి విచారణ జరిపి ఈ ఏడుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ తెలిపారు. "ఇలాంటి అక్రమ లింగ నిర్ధారణ పరీక్షలు, అబార్షన్లలో పాలుపంచుకున్న వారిపై కఠిన చర్యలు తప్పవు. సంబంధిత ఆసుపత్రులు, మెడికల్ షాపులు కూడా సీజ్ చేస్తాం"లిలి అని డీఎస్పీ ప్రసన్నకుమార్ హెచ్చరించారు.



## తహసీల్దార్ రమాదేవిని సన్మానించిన మండల మీసేవ నిర్వాహకులు

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



79వ స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో ఖమ్మం జిల్లా కలెక్టర్ చేతుల మీదగా బోనకల్ తహసిల్దార్ ఎం రమాదేవికి ఉత్తమ తహసిల్దార్ గా ప్రశంసా పత్రం అందుకున్న సందర్భంగా బుధవారం బోనకల్ మండల మీసేవ నిర్వాహకులు ఆమెను ఘనంగా సన్మానించారు, అనంతరం మీసేవ నిర్వాహకులు మాట్లాడుతూ గతంలో అనేకచోట్ల తహసీల్దారుగా పనిచేస్తూ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజలకు ఏ సమస్య వచ్చినా తక్షణమే వాటిని పరిష్కారం చూపే విధంగా నిర్ణయాలు తీసుకోవటం ప్రజలకు న్యాయం చేకూరే విధంగా పనిచేయటం ప్రభుత్వం ఏ కార్యక్రమం చేపట్టిన తన వంతుగా ప్రజలకు సేవలు అందిస్తూ బోనకల్ మండలానికి తహసీల్దారుగా రావడం చాలా సంతోషకరమని తెలియజేశారు,ఈ కార్యక్రమంలో మీసేవ మండల అధ్యక్షులు యంగల రవికుమార్, పి కోటేశ్వరరావు, మరీదు రంగయ్య, ఆఫీజ్, వనజ ,ఫినిజిన్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కోసం రైతులకు షరతులు పెడుతున్న 5ఎరువుల దుకాణాలపై కేసులు

### ట్రేడ్ లైసెన్స్ రద్దు చేయాలని వ్యవసాయ శాఖకు సిఫార్సు

### పోలీస్ కమిషనర్ సునీల్ దత్

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

యూరియా అవసరాన్ని ఆసరాగా చేసుకొని కొంతమంది ఎరువుల దుకాణదారులు యూరియా కావాలంటే ఇతర ఎరువులు,పురుగుల మందు డబ్బాలు కొనుగోలు చేయాలని రైతులకు షరతులు పెడుతున్నారని, ఆలా షరతులు పెడుతున్న ఐదు ఎరువుల దుకాణాలపై టాస్క్ ఫోర్స్ పోలీసులు ఆకస్మికంగా దాడులు చేసి కేసులు నమోదు చేశారాని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు.రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా పకడ్బంది చర్యలు తీసుకోవడంలో భాగంగా ఏర్పాటు చేసిన టాస్క్ ఫోర్స్ పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు బుధవారం నేలకొండపల్లి,చింతకాని,రఘునాథపాలెం, సత్తుపల్లి మండలలోని ఎరువుల దుకాణాలలో ఆకస్మికంగా సోదాలు నిర్వహించారు.రైతులకు యూరియాతో పాటు ఇతర బయోస్టిమ్యులెంట్ ట్యాగ్ చేసి యూరియాను విక్రయిస్తున్నట్లు గుర్తించారని తెలిపారు. వారి ట్రేడ్ లైసెన్స్ రద్దు చేయాలని వ్యవసాయ శాఖకు సిఫార్సు చేసినట్లు తెలిపారు.రైతుల అవసరాన్ని ఆసరాగా చేసుకొని అవసరం లేకున్నా యూరియా తో పాటు ఇతర ఎరువులు, పురుగు మందు డబ్బులు బలవంతంగా అంటగట్టి, వ్యాపార లాభాల కోసం రైతులకు ఆర్థిక భారం మోపుతున్నారని పేర్కొన్నారు.రైతులు సైతం యూరియా కొనుగోలు సమయంలో దుకాణదారులు ఏమైనా షరతులు పెడితే స్థానిక పోలీసులకు,వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

## భారతీయ జనతా పార్టీ మండల కార్యాలయం ప్రారంభ కార్యక్రమం

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



చింతకాని మండలంలో భారతీయ జనతా పార్టీ మండల కార్యాలయప్రారంభంబిజెపి మండల అధ్యక్షులు కొండా గోపి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన నెల్లూరు కోటేశ్వరరావు విచ్చేసి రిబ్బన్ కట్ చేసి,బీజేపీ జెండా ఆవిష్కరించారు. బిజెపి పార్టీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరు నాగేశ్వరావు, ప్రభారీ మందడపు సుబ్బారావు, సీనియర్ నాయకులు మదినేని వెంకటేశ్వర్లు,అనగాని రామారావు, కొరిపెలి శ్రీను, చెన్నూరి నాగచారి, షేక్ సిద్దుమియా, ప్రధాన కార్యదర్శులు గోదా మంగయ్య, ఇమ్మడి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు బక్క సత్యనారాయణ, చింతల కృష్ణ, పులి ప్రవీణ్, యువ మోర్చా మండల అధ్యక్షులు సత్తెనపల్లి గోపి, నాయకులు బూత్ అధ్యక్షులు బల్లి పిచ్చారావు,బుర్ర శ్రీను, పరిచగాని ఎల్లయ్య, నరసింహారావు, వేముల ఎల్లయ్య, నర్సంశెట్టి కృష్ణారావు, బుర్ర శ్రీను, దేశిన్ని గోపాలరావు,ముత్తయ్య, తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా స్వర్గీయ రాజీవ్ గాంధీ 81వ జయంతి వేడుకలు .

### వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)



తుంగతుర్తి మండలం కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేయడం జరిగింది ఈకార్యక్రమానికిముఖ్యఅతిథిగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న( బిఎన్) మాట్లాడుతూ ఇండియన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఉన్నటువంటి రాజీవ్ గాంధీ 1984 లో 40 సంవత్సరాల వయసులో ప్రధానమంత్రి బాధ్యతలు స్వీకరించారు ...టెలి కమ్యూనికేషన్ టెక్నాలజీ ని మరింత మెరుగుగా బావిష్యతు తరాలకోసం టెలిఫోన్ ని గ్రామా స్థాయికి తీసుకెళ్ళారు. ఈరోజు మన దేశం 4జి టెక్నాలజీ వాడుతున్నాము అంటే... దీనికి కృషి చేసింది రాజీవ్ గాంధీ ...విద్యా విదానాన్ని మెరుగు చేసి దెస వ్యాప్తంగా ప్రతి మండలములో గ్రామాలలో పాఠశాలలు నిర్మించారు 18 ఏళ్లకే భారత పౌరులకు ఓటుహక్కుకల్పించారు. మిలిటరి ని ప్రపంచ దేశాలకు దీటుగా మరింత శక్తీవంతం గా మార్చారు భారత దేశానికీ మొదటగా కంప్యూటర్ ని ప్రవేశ పెట్టారు ప్రపంచ దేశాలలో ఆర్థిక వృద్ధి రేటు పెరిగే విదంగా దోహద పడ్డారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా స్టేట్ కోఆర్డినేటర్ కొండారాజు, రామాలయం గుడి చైర్మన్ ఏనగందుల సంజీవ, జిల్లా కాంగ్రెస్ నాయకులు కలకోట్ల మల్లేష్, ఆకారపు ముత్తిలింగం, మిరియాల శ్రీను, కొమ్ము దేవదానం తదితరులు పాల్గొన్నారు.

## స్పీక్ యూరియా రేకు డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమం

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



బుధవారం రోజున పందిళ్ళపల్లి రేకు పాయింట్ నందు జిల్లా వ్యవసాయ అధికారి డి పుల్లయ్య మరియు రేకు పాయింట్ ఆఫీసర్ టెక్నికల్ ఏవో పవన్ కుమార్ స్పీక్యూరియా రేకు డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది స్పీక్ కంపెనీకి సంబంధించిన యూరియా 964.80 టన్నులు , డి ఏ పి -127.60 టన్నులు ,20:20:0:13-446.60 టన్నులు, 10.26.26-63 టన్నులు , జి ఎస్ ఎస్ పి-63.80%ు% టన్నులు రావడం జరిగింది .దీనిని డిస్ట్రిబ్యూషన్ లో భాగంగా, మార్క్‌ఫెడ్ కు మరియు డిస్ట్రిబ్యూటర్లకు సరఫరా చేయడం జరిగింది

## రక్త దానం చేయండి- ప్రాణ దాతలు కండి..

### 'మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్'లో పాల్గొన్న జనసేన నాయకులు ప్రేమ్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

బంజారాహిల్స్ లోని చిరంజీవి ఐ, బ్లడ్ బ్యాంక్ కార్యాలయంలో మెగాస్టార్ చిరంజీవి 70వ జయంతి వేడుకలలో భాగంగా మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ సినీ దర్శకుడు సూర్య తేజ, పంతం పవన్, ఆహ్వానం మేరకు జనసేన పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇంచార్జి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ ప్రత్యేక అతిథిగా పాల్గొని రిబ్బన్ కటింగ్ చేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ రక్తదానం ఒక మహోన్నతమైన సేవ అని యువత రక్తదానంలో ముందుండాలని, సమాజం కోసం నిరంతరం ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రేమ్ కుమార్ ని నిర్వాహకులు శాలువాతో సత్కరించి, ఆయన సమాజానికి చేసిన సేవలు, రాజకీయాల్లో పాటిస్తున్న విలువలు, అందరికీ ఆదర్శప్రాయమని నిర్వాహకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కలిగినీడి ప్రసాద్, అడబాల షణ్ముఖ, పోలే బోయిన శ్రీనివాస్, పులగం సుబ్బు, కార్యకర్తలు, అభిమానులు, స్నేహితులు తదితరులు న్నారు



## నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన జిల్లా పంచాయతీ అధికారి ఆశలత

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



మండల పరిధిలోని ముష్టికుంట్ల, బోనకల్, గార్లపాడు, గ్రామాల్లో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను బుధవారం జిల్లా పంచాయతీ అధికారి ఆశలత పరిశీలించి, వారికున్న సమస్యలను తెలుసుకొని, వారికి కొన్ని సూచనలు చేశారు, ఇసుక, ఇటుక ఇనుము, ప్రభుత్వం నిర్దేశించిన రేట్లు మాత్రమే లబ్ధిదారుల నుంచి తీసుకోవాలని అదనంగా రేట్లు పెంచితే సంబంధిత అధికారులకు దృష్టికి తెలియజేయాలని తెలిపారు, మండలంలోని అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు అందరూ ఇళ్ల నిర్మాణ పనులను త్వరతిగతిన పూర్తి చేయాలని అందుకు ప్రభుత్వం సహకారం అందిస్తుందని, గృహ నిర్మాణం లబ్ధిదారులకు తెలియచేశారు ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి , ముష్టికుంట్ల పంచాయతీ కార్యదర్శి, సైదా, బోనకల్ పంచాయతీ కార్యదర్శి కోలా రాజేశ్వరి, పాల్గొన్నారు.

## భారీ వర్షాలతో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలి

### సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



చింతకాని ఇటీవల కురిసిన భారీ వర్షాలతో పత్తి పెసర పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం మధిర కార్యదర్శి మడిపల్లి గోపాలరావు కోరారు. బుధవారం పాతర్లపాడు పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వర్షాల వల్ల నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరానికి25 వేల రూపాయలు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు పంటల సాగు చేసి మూడు నెలల కాలం గడిచిన గాని యూరియా అందుబాటులో ఉంచకపోవడం దురదృష్టకరమన్నారు. యూరియా అందించకపోవడం రైతులు పాలిట శాపంగా మారిందన్నారు రాష్ట్ర ప్రభుత్వాన్ని అడిగితే కేంద్ర ప్రభుత్వం మీద ,కేంద్ర ప్రభుత్వం అని అడిగితే రాష్ట్ర ప్రభుత్వం మీద ఒకరిపై ఒకరు చాడీలు చెప్పుకోవడమే తప్ప%శీ% రైతులకు అందుబాటులో యూరిన్చకపోవడం బాధాకరమన్నారు. గతంలో ప్రతి ఫెర్టిలైజర్ షాప్ ఎదుట సొసైటీ కార్యాలయాలు ఎదుట చెప్పులు క్యూలో పెట్టి నిలబడి తోపులాటలో చనిపోయిన రైతులను ఎంతోమంది ఉన్నారని మళ్ళీ అలాంటి పరిస్థితి నెలకొందని అలాంటి పరిస్థితి నెలకొనక ముందే రైతులు అందుబాటులో యూరియా ఉంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వత్సవాయి జానకి రాములు, దేశ బోయిన ఉపేందర్, కృష్ణమూర్తి, పులి యజ్ఞ నారాయణ, ఆలస్యం రవి,గడ్డం రమణ, గడ్డం కోటేశ్వరరావు, మడపల్లి కిరణబాబు, కిలారి కిరణ్, మంచాల బజార్ ,పంగా గోపయ్య తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన డిపిఓ

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



మండల పరిధిలోని నాగులవంచ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా డిపిఓ ఆశాలత తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్పటల్లో పరిసరాలను పరిశీలించి పరిశుభ్రత ఏ విధంగా ఉందో తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రంలో ఉన్న డాక్టర్ని ,వైద్య సిబ్బందిని ఆమె అభినందించారు.కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వేణు ఎంపీ ఓ పర్వీన్ కౌసర్, చిరంజీవి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు .

TIMES OF VARTHA (21-08-2025)1_times of varha main (13-2).qxd 8/21/2025 9:36 AM Page 6




# సిబిఐకి చిక్కిన నేషనల్ హైవే ప్రాజెక్టు డైరెక్టర్

- ఎన్‌హెచ్‌ఎఐ వరంగల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ (పిఐయు విభాగం) గొల్ల దుర్గాప్రసాద్ ను అరెస్టు చేసిన సిబిఐ
- గూడూరు టోల్ ప్లాజా ప్రక్కన ప్రైవేట్ హెూటల్ యజమాని నుండి 60 వేల లంచం తీసుకుంటూ ఉండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న చేసిన సిబిఐ
- వరంగల్, హైదరాబాద్, సదాశివపేట లో దుర్గ ప్రసాద్ కలిగియున్న ఇండ్లలో సిబిఐ సోదాలు
- విలువైన దస్తావేజులను దొరికినట్లు సిబిఐ ఒక ప్రకటనలో వెల్లడి




టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి జిల్లా ప్రతినిధి



భారత జాతీయ రహదారుల సంస్థ (నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా) ఎన్ హెచ్ 202 హైదరాబాద్ వరంగల్ రహదారుల్లో యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం గూడూరు వద్ద టోల్ ప్లాజా కేంద్ర ప్రభుత్వంచే నిర్వహించబడుతుంది. వరంగల్ ప్రాజెక్టు డైరెక్టర్ (పి ఐ యు) విభాగానికి చెందిన గొళ్ళ దుర్గాప్రసాద్ విధులను నిర్వహిస్తున్నారు. ఈ రహదారిపై హైదరాబాద్.. వరంగల్ వైపు నిత్యం వేలాది వాహనాలు ప్రయాణాలు చేస్తుంటాయి. వరంగల్ నుంచి హైదరాబాద్కు వెళ్లే వాహనాలు ఆగే ప్రదేశం పక్కన ఇటీవల కాలంలో ఇరువైపులా హెూటల్ నిర్ణయించబడుతుంది. అయితే హెూటల్ యజమానికి భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులను గురి చేయకుండా చూసేందుకు హెూటల్ యజమాని నుండి ప్రొజెక్టర్ దుర్గాప్రసాద్, అతని తో ఉండే ప్రైవేట్ వ్యక్తి తో లక్ష రూపాయలు లంచాన్ని మాట్లాడుకున్నట్లు సిపిఐ అధికారులు వేసిన ప్రకటనలో తెలిపారు. అయితే 60 వేల రూపాయలను ఇచ్చేందుకు ప్రైవేట్ హెూటల్ యజమాని ఒప్పందం కుదుర్చుకున్నాడు. ఈ మేరకు అట్టి 60 వేల రూపాయలు మంగళవారం ఉ దయం గూడూరు టోల్ ప్లాజా కార్యాలయంలో ఈస్తుండగా వలవేసి సిద్ధంగా ఉన్న సిపిఐ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా గోళ్ళ దుర్గాప్రసాద్, అతనితో ఉన్న ప్రైవేటు వ్యక్తి వేణు యాదవులను అరెస్టు చేసి హైదరాబాదులోని సిపిఐ కార్యాలయానికి తరలించారు. హైదరాబాద్, వరంగల్, సదాశివపేట లో దుర్గ ప్రసాద్ కు చెందిన గృహాలలో సిబిఐ అధికారులు సోదాలు నిర్మించినట్లు సిబిఐ ఒక ప్రశ్నకు తెలిపింది. ఈ సోదాలలో దుర్గ ప్రసాద్ ఇండ్ల నుండి విలువైన డాక్యుమెంట్లను స్వాధీన పరుచుకున్నట్లు వారు వారి పెట్టడంలో వివరించారు. దుర్గాప్రసాద్, అతనితో అరెస్ట్ చేసిన వేణు యాదవ్ లపై కేసు నమోదుచేసి సి.బి.ఐ కోర్టులో హాజరు పరిచినట్లు వారు బుధవారం విడుదల చేసిన విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంటున్నారు. ఇది ఇలా ఉండగా. హైదరాబాద్.. వరంగల్ ఎన్ హెచ్ 202 జాతీయ రహదారి ఏర్పాటు చేసినట్లు నుండి గూడూరు టోల్ ప్లాజా వరంగల్ వైపు నుండి వచ్చే వాహనాలు ఆగే ఇరువైపులా ప్రైవేట్ వ్యక్తులు వారి ఉపాధి కోసం టీ స్టాల్స్, టిఫిన్ సెంటర్స్, డాబాలను ఏర్పాటు చేసుకొని జీవిస్తున్నారు. జాతీయ రహదారుల అధికారులను మచ్చిక చేసుకుకొని జాతీయ రహదారులకు చెందిన భూములను కార్పొరేట్ స్థాయి ఫైవ్ స్టార్ హెూటల్ అను మరిపించే స్థాయిలో రెస్టారెంట్లు, లాడ్జింగ్, భార్ సౌకర్యం కలిగిన రెస్టారెంట్ల యజమానులు ఆక్రమించుకుని పెద్దపెద్ద భవనాలను నిర్మించి వ్యాపారాలను కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో ఇటీవల గూడూర్ టోల్ ప్లాజా వరంగల్ వైపు నుండి హైదరాబాద్ వైపు వాహనాలు ఆగే ఇరువైపులా రాఘవేంద్ర ఉడిపి రెస్టారెంట్లను ఏర్పాటు చేశారు, టోల్ ప్లాజా కలిగి ఉన్న ప్రభుత్వ భూమిలో రాఘవేంద్ర హెూటల్ ఏర్పాటు చేశారు. కుడివైపులో మరో రాఘవేంద్ర ఉడిపి హెూటల్ ఏర్పాటు చేసి వ్యాపారాలను కొనసాగిస్తున్నారు. కాగా బడబాబులు వారి వ్యాపార సౌలభ్యాల కోసం చట్టవిదంగా, జాతీయ రహదారుల భూములను ఆక్రమించుకున్న వారిపై సమగ్ర విచారణ చేసి చర్యలు చేపట్టాలని పలువురు సిబిఐ అధికారులతో కోరుచున్నారు. అదేవిధంగా ప్రభుత్వ భూమిలో ఏర్పాటుచేసిన రాఘవేంద్ర హెూటల్ యజమానిపై కూడా విచారణ జరపాలని ప్రజలు కోరుతున్నారు.

## దిల్ కుష్ నగర్ కు బస్సు వచ్చేవరకు సిపిఎం ప్రజల పక్షాన పోరాటం చేస్తుంది.

**దిల్ కుష్ నగర్ కీ ఆర్టీసీ బస్ సౌకర్యం కల్పించాలనీ సిపిఎం పార్టీ సంతకాల సేకరణ**

**సీపీఎం మేడ్చల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్**

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి




కూకట్ పల్లి నియోజకవర్గం లోని 120డివిజన్ లోని దిల్ కుష్ నగర్ కీ ఆర్టీసీ బస్ సౌకర్యం కల్పించాలని దిల్ కుష్ నగర్ ఎస్ వి మోడల్ స్కూల్ దగ్గర సీపీఎం పార్టీ సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సీపీఎం పార్టీ మేడ్చల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్ పాల్గొని ఆయన మాట్లాడుతు 09.04.1999 నుండి జీడిమెట్ల బస్ డిపో నుండి చింతల్, పాపిరెడ్డి నగర్, బాల్ రెడ్డి నగర్, పద్మ నగర్ గుండా దిల్ కుష్ నగర్ కీ ఆర్టీసి బస్ వచ్చేది. గత రెండు సం. ల క్రితం రోడ్లు మరమ్మతుల పనుల కారణం గా బస్ నిలిపేశారు. సిసి రోడ్ ల పనులు పూర్తి అయి ఒక సంవత్సరం, అయినా కానీ ఇప్పటి వరకు బస్ లు రావడం లేదు వెంటనే బస్సు సౌకర్యం కల్పించాలని జీడిమెట్ల డిపో మేనేజర్ కు, రాష్ట్ర ప్రభుత్వానికి సంతకాల సేకరణ రూపంలో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఆర్టిసి బస్సు దిల్ కుష్ నగర్ కు వచ్చేవరకు ఎర్రజెండా సిపిఐ ఎం ప్రజల పక్షాన పెద్ద ఎత్తున పోరాటం చేస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ బాలనగర్ మండల కమిటీ సభ్యురాలు ఏ.విజయ స్థానిక ప్రజలు సువర్ణ,భాగ్య, మాధవి లత, మాబ్జాన్, రమాదేవి,షమీం,అగ్జరీ, మున్వర్,పాషా, పాయాజ్, ఫరూక్, తదితరులు పాల్గొన్నారు...

## రాష్ట్ర మహాసభలలో పాల్గొన్న మండల ప్రతినిధులు



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

భారత కమ్యూనిస్టు పార్టీ మేడ్చల్ గాజుల రామారంలో జరుగుతున్న 4వ తెలంగాణ రాష్ట్ర మహాసభలలో పాల్గొన్న చింతకాని మండల ప్రతినిధులు జమ్ముల జితేందర్ రెడ్డి,దూసరి గోపాలరావు, పావులూరు మల్లికార్జునరావు, కూచిపూడి రవీంద్రబాబు, దూసరి శ్రీరాములు ,వేపూరి రవీంద్రబాబు, కొండపర్తి గోవింద రావు, రాసాల మోహన్ రావుతదితరులున్నారు.

## ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన ఆశాలత

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



నాగులవంచ గ్రామపంచాయతీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల, ఇందిరమ్మ ఇల్లు , గ్రామంలో జరుగుతున్న పారిశుద్ధ పనులను పరిశీలించి విలువైన సూచనలు జారీ చేసిన జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత.పారిశుద్ధ్య నిర్వహణ పట్ల డిపిఓ సంతృప్తి వ్యక్తం చేసినారు.కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి పర్వీన్ కౌసర్,గ్రామ కార్యదర్శి బి చిరంజీవి పాల్గొన్నారు.

## పెద్దబాలశిక్ష బహూకరణ.

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



చింతకాని గ్రామానికి చెందిన ఖాసీంసాహెబ్ కోరిక మేరకు మాజీ సాగునీటి సంఘం అద్యక్షులు, మాజీ శ్రీచెన్నకేశవస్వామి దేవస్థానం చైర్మన్‌కిలారు జగన్ మోహన్ రావు పెద్దబాలశిక్ష మొదటి,రెండవ భాగాలు ఖాసీంసాహెబ్ కి బహూకరించినారు.

## ఉద్యోగాల కోసం కాకుండా ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి విద్యార్థులు ఎదగాలి

**జేఎన్ టి యూహెచ్ వీసీ ప్రొఫెసర్ టి. కిషన్ కుమార్ రెడ్డి పిలుపు...**

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



మంథని ఇంజనీరింగ్ విద్యార్థులు ఉద్యోగాలు పొందడమే కాకుండా, భవిష్యత్తులో ఇతరులకు ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలని జేఎన్ టి యూ హైదరాబాద్ వైస్-చాన్స్‌లర్ ప్రొఫెసర్ టి. కిషన్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్‌ప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా (అలీప్) ఆధ్వర్యంలో, ప్రపంచ బ్యాంకు నిధులతో భారత ప్రభుత్వం చేపట్టిన రైసింగ్ అండ్ ఆక్సిలీరేటింగ్ ఏమ్మెస్ కార్యక్రమంలో భాగంగా, తెలంగాణ ప్రభుత్వ పరిశ్రమల శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సంయుక్తంగా జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల, మంథనిలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా. బి. విష్ణువర్ధన్ అధ్యక్షత వహించారు. జేఎన్ టి యూహెచ్ డైరెక్టర్ (ఇంట్రెప్రెనేర్షిప్, ఇన్నోవాషన్ అండ్ స్టార్టప్) ప్రొఫెసర్ ఆర్. శ్రీదేవి నేతృత్వంలో, వీసీ ప్రోత్సాహంతో గ్రామీణ ప్రాంతాల్లోని అనుబంధ కళాశాలల్లో ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో బుధవారం మంథని కళాశాలలో అవగాహన సదస్సు జరిగింది. కార్యక్రమ ఆరంభంలో వీసీ ప్రొఫెసర్ టి. కిషన్ కుమార్ రెడ్డి, రెక్టర్ డా. కె. విజయ కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ డా. కె. వెంకటేశ్వరరావు ఆన్‌లైన్ ద్వారా విద్యార్థులకు సందేశం ఇచ్చారు. మారుమూల ప్రాంతాల్లోని విద్యార్థులను ప్రోత్సహించడానికి ప్రత్యేకంగా చేపడుతున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సదస్సులో పాల్గొన్న 250 మంది విద్యార్థులకు 15 రోజులపాటు స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్, ప్రభుత్వ ఫండింగ్ పథకాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించనున్నారు. అలాగే 15 మంది ఔత్సాహిక విద్యార్థులు తమ అంకుర, వినూత్న ఆలోచనలను ప్రదర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా 500 అంకుర స్టార్టప్ సంస్థలను తెలంగాణలో ఏర్పాటు చేసి, ఔత్సాహికులకు శిక్షణ ఇవ్వాలన్నది లక్ష్యంగా ఉందని నిర్వాహకులు తెలిపారు. ఈకార్యక్రమంలో అలీప్ డైరెక్టర్ కన్నెగంటి రమాదేవి, చీఫ్ ఇన్నోవేషన్ అధికారి డా. జహురుల్లా, వైస్-ప్రిన్సిపాల్ ఎం. ఉదయ్‌కుమార్, ఇంక్యుబేషన్ మేనేజర్ ఎ. నవీన్ కృష్ణ, స్టార్టప్ ఫౌండర్ సాజిద్, సమన్వయకర్త వంశీ, ప్లేస్‌మెంట్ ఇన్‌చార్జ్ కావ్య, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి

**నివాళులు అర్పించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్..**

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



మాజీ ప్రధాని స్వర్గీయ కీ.శే రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా 124 ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ వారి కార్యాలయంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికింది రాజీవ్ గాంధీనే అన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారత దేశాన్ని నిలిపిన ఘనత ఆయనదేనని గుర్తుచేశారు. దేశంలో బీదరికాన్ని పారద్రోలి సమసమాజ స్థాపనకు ఆయన చేసిన కృషి ఎప్పటికి మరవలేమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, రాజ్యలక్ష్మి, సౌందర్య, అరుణ, మంజుల, ప్రశాంత్ తదితరులున్నారు

## 24న శేరిలింగంపల్లి బిఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమావేశం..

**పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు...**

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

ఈ నెల 24న మియాపూర్ నరేన్ గార్డెన్స్ లో శేరిలింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ముఖ్య అతిథులుగా పాల్గొననున్నారు. ఈ సమావేశానికి సన్నాహకంగా, మియాపూర్ లోని అతిధి బాంక్వెట్ హాల్ లో జరిగిన శేరిలింగంపల్లి బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో శేరిలింగంపల్లి ముఖ్య నాయకులతో కలిసి పాల్గొన్న ఎర్రబెల్లి సతీష్ రావు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కార్పొరేటర్ లు, మాజీ కార్పొరేటర్ లు, డివిజన్ ఇంచార్జ్ లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..




## "శిఖర రసోయి రెస్టారెంట్"ను ప్రారంభించిన వడ్డేపల్లి రాజేశ్వర్ రావు

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



కూకట్ పల్లి బాలకృష్ణ నగర్ లో మిత్రుడు మహేశ్వర్ రెడ్డి ఆహ్వానం మేరకు "శిఖర రసోయి రెస్టారెంట్" ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొన్నారు, రాజేశ్వరరావుకి మహేశ్వర్ రెడ్డి వారి మిత్ర బృందం ఘన స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు, మహేశ్వర్ రెడ్డిని అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ %ఆధునిక సదుపాయాలతో ప్రారంభమైన ఈ "శిఖర రసోయి రెస్టారెంట్" కూకట్‌పల్లి ప్రజలకు ఉత్తమమైన భోజన సౌకర్యాలను అందిస్తుందని, యువతకు కొత్త ఉపాధి అవకాశాలను కల్పిస్తుందని అన్నారు. వారి ఆహ్వానం మేరకు రెస్టారెంట్ ప్రారంభోత్సవానికి విచ్చేసినందుకు రెస్టారెంట్ యజమానులు రాజేశ్వరరావు కి కృతజ్ఞతలు తెలిపారు..

## రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు..

**నివాళులు అర్పించిన టిపిసి ఉపాధ్యక్షులు బండి రమేష్..**

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



ఐటీ రంగంలో సంస్కరణలకు ఆద్యుడు దివంగత మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ అని టిపిసి ఉపాధ్యక్షులు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా బుధవారం రమేష్ స్థానిక నాయకులతో కలిసి బాలనగర్ మూసాపేట్, కెపిహెచ్ బి కాలనీలోని ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు .ఈ సందర్భంగా రమేష్, మాట్లాడుతూ ఐటీ రంగంతోపాటు పాలనలోను సామాన్యుడి అభివృద్ధి లక్ష్యంగా సంస్కరణలు చేపట్టిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ, నేటి యువత ఆయన బాటలో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్ , బ్లాక్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు , యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యూఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఏస్సీ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు, సేవ్ దళ్ నాయకులు , కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు..

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ





- వివిధ అనారోగ్య సమస్యలతో వచ్చే పేషెంట్లకు వైద్యులు నాణ్యమైన వైద్యం అందించాలి
- యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు





టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

యాదగిరిగుట్ట మండలంలోగల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఆసుపత్రి లో అటెండెన్స్, ఓపి రిజిస్టర్లను పరిశీలించారు ఈరోజు ఎంత మంది పేషెంట్లు ఓపి వచ్చారని సంబంధిత అధికా రులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడుతూ ఆసుపత్రి లోఉన్న డాక్టర్, సిబ్బంది సరిగా కుంటున్నారా అని పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు.గత నెలలో ఈ ఆసుపత్రి లో ఎన్ని నార్మల్ డెలివరీ లు జరిగాయో అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వ ఆసుపత్రి లో డెలివరీ అయిన గర్భిణి కుటుంబ సభ్యులతో ఫోన్‌లో కలెక్టర్ మాట్లాడారు,డాక్టర్లు,సిబ్బంది ఎలా స్పందించారని, ఏమైనా మిమ్మల్ని ఇబ్బంది పెట్టారా అని అడిగారు, పుట్టిన బేబీ, తల్లి, ఆరోగ్యంగా ఉన్నారా అని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రి లో సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలన్నారు.ఆసుపత్రి వచ్చే గర్భిణీ స్త్రీలతో వైద్యాధికారులు వారితో మాట్లాడుతూ వారి ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసు కోవాలన్నారు.ఈకార్యక్రమంలో వైద్యాధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లపై రాష్ట ప్రభుత్వం వెంటనే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలి

- బీసీ రిజర్వేషన్ల పై బిజెపి వైఖరిని ప్రజల్లో ఎండగట్టాలి
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్

హైదరాబాద్ : బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అఖిలపక్ష రాజకీయ పార్టీలు, బీసీ సంఘాలు, మేధావులతో సమా వేశం ఏర్పాటు చేయాలని, సమావేశం తర్వాతనే బీసీ రిజర్వేషన్ల పెంపుపై ప్రభు త్వం ముందుకు వెళ్లాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజు ల శ్రీనివాస్ గౌడ్ సీఎం రేవంత్ రెడ్డికి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. బీసీలకు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన బిల్లు కు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ప్రకటించి, తీరా ఢిల్లీలో పార్లమెంటులో చట్టం చేసే విషయంలో బిజెపి పార్టీ ద్వంద విధానం వ్యహరిస్తుందని, ముస్లిం లకు 10 శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నారని అంటు తప్పుడు ప్రచారం సృష్టించి బీసీలలో గందరగోళం చేస్తున్న విధానాన్ని ఎండగట్టడానికి, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడానికి తక్షణం అఖిలపక్ష రాజకీయ పార్టీలు, బీసీ సంఘాలు, మేధావులు, పౌర సంఘాలతో సమావేశం ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 18 తేదీన జరిగే క్యాబినెట్ సమావేశంలో స్థానిక ఎన్నికలపై నిర్ణయం తీసుకుంటారని వస్తున్న వదంతులపై ప్రభుత్వం స్పష్టతని ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.బీసీ రిజర్వేషన్లు పెంచే బాధ్యత కేంద్ర ప్రభుత్వానీదే అయినప్పటికీ, ఉల్టా చోర్ కొత్వాల్ అన్న చందంగా బీసీ రిజర్వేషన్లు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పెంచిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని బిజెపి నేతలు డిమాండ్ చేయడం దయ్యాలు వేదాలు వల్లించిన చందంగా ఉందన్నారు. బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతనే ఎన్నికలకు వెళ్లేలా రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ రూపొందించి ముందు సాగాలని, అప్పటివరకు స్థానిక ఎన్నికల నిర్వహణ వద్దని జాజుల శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వానికి ఈ సందర్భంగా సూచించారు.

## పులివెందుల ఫలితం, మంత్రులకు చంద్రబాబు కీలక ఆదేశాలు..!!

పులివెందుల జెడ్పీటీసీ టీడీపీ గెలిచింది. మాజీ సీఎం జగన్ సొంత జిల్లాలో పులి వెందులతో పాటుగా ఒంటిమిట్ట జెడ్పీ టీసీలను టీడీపీ దాదా పుగా ఏకపక్షంగా విజయం సాధించింది. ఈ ఎన్నిక లు అప్రజాస్వామికంగా జరిగాయని వైసీపీ ఆరోపిస్తోంది. మూడు దశాబ్దాల తరువాత పులివెందులలో ప్రజాస్వామ్య బద్దంగా ఓటింగ్ జరిగిందని టీడీపీ చెబుతోంది. తాజా ఫలితాల పైన చంద్రబాబు తన మంత్రివర్గ సహచరులతో మాట్లాడారు. కీలక వ్యాఖ్యలు చేసారు. పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థి మారెడ్డి లతారెడ్డి ఘన విజయం సాధించారు. 6,735 ఓట్ల మెజారిటీతో టీడీపీ అభ్యర్థి లతారెడ్డి గెలిచారు. ఈ గెలుపు పై పార్టీ అధినేత.. ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థి ఘన విజయంపై మంత్రులతో మాట్లాడారు. కడప జిల్లాలోని టీడీపీ నేతలంతా పులివెందుల విజయం పట్ల స్పందించాలని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు జరిగాయని పేర్కొన్నారు. 30 ఏళ్ల తర్వాత చరిత్ర తిరగరాశామని మంత్రుల కు చంద్రబాబు చెప్పుకొచ్చారు. పులివెందుల ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేసారన్నారు. పులివెందులలో గతం కంటే భిన్నంగా ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికలు జరగిన కారణంగానే ఉప ఎన్నికలకు 11 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. పులివెందుల కౌంటింగ్‌లో 30 ఏళ్ల తర్వాత ఓటు వేశామని ఓటర్లు స్లిప్ పెట్టారని .. అంటే అక్కడ పరిస్థితులు ఎలా ఉన్నాయనేది ప్రజలు గమనించాలని సూచించారు. టీడీపీ నేతలు పులివెందుల విజయంపై ప్రజలను చైతన్యం చేసే విధంగా మాట్లాడాలని మార్గ నిర్దేశం చేశారు. పులివెందులలో జగన్ రెడ్డి అరాచకాల నుంచి ప్రజలు ఇప్పుడిప్పుడే బయటపడుతున్నారని నొక్కిచెప్పారు. 30 ఏళ్ల తర్వాత పులివెందుల ప్రజలు ఓటు వేశారనేది ఏపీలో ప్రజలకు తెలియచేయాలని సీఎం చంద్రబాబు చెప్పారు. ఎన్నికలు ప్రజాస్వామ్యయుతంగా జరిగాయని కూడా చెప్పాలని మంత్రులకు సీఎం చంద్రబాబు స్పష్టం చేసారు.

## లోతట్టు ప్రాంత నివాసలను ఖాళీ చేయండి







- గువ్వలేటి వంతెన వద్ద నీటి ప్రవాహాన్ని పరిశీలిన
- బాటసింగారం నుండి మజీదపూర్‌రోడ్‌లో వంతెన పై భార్కెడ్స్ ఏర్పాటుకి ఆదేశం
- అబ్దుల్లాపూర్ మెట్ ఎం.ఆర్.ఓ

అబ్దుల్లాపూర్ మెట్

బాటసింగారం గ్రామంలో తహశీల్దార్ గుడ్డి బావిని సందర్శించి పక్కకు అనుకొని ఉన్న ఇంటిని ఖాళీ చేయమని చెప్పడం జరిగింది. బాటసింగారం నుండి మజీదపూర్ రోడ్ లో వంతెన పై భార్కెడ్స్ వేయమని పోలీస్ వారికి తెలిపినారు, గువ్వలేటి వంతెన మర్పల్లిలో నీటి ప్రవాహని సందర్శించినారు.

## తెలంగాణ జాగృతి అనుబంధ విభాగాలు, జిల్లా అధ్యక్షుల నియామకం

- పదవుల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ కులాలకు అధిక ప్రాధాన్యత
- నూతన నియామకాలు వెంటనే అమల్లోకి వస్తాయని ప్రకటించిన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



హైదరాబాద్ :

తెలంగాణ జాగృతి సంస్థాగత నిర్వహణలో భాగంగా పలు అనుబంధ విభాగాలకు అధ్యక్షులతో పాటు 11 జిల్లాలకు అధ్యక్షులను నియమించామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఒక ప్రకటనలో తెలిపారు. నూతన నియామకాలు వెంటనే అమల్లోకి వస్తాయని పేర్కొన్నారు. నూతన బాధ్యులు సంస్థ బలోపేతానికి, ఆశయాల సాధనకు శక్తివంచన లేకుం డా కృషి చేయాలన్నారు. తెలంగాణ జాగృతి ఏర్పాటు నుంచి సంస్థాగత పదవు ల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, ఈరోజు నియామకాల్లోనూ ఆయా కులాలతో పాటు మైనార్టీలకు ప్రాధాన్యత ఇచ్చామని తెలిపారు. 11 జిల్లాలకు అధ్యక్షులను నియమిస్తే వారిలో ఐదుగురు బీసీలు, ఇద్దరు ఎస్సీలు, ఒకరు ఎస్టీ ఉన్నారని తెలిపారు. అనుబంధ విభాగాల అధ్యక్షులు, ఉపాధ్యక్షుల నియామకాల్లోనూ సామాజిక న్యాయం పాటించామని పేర్కొన్నారు.

## ఏపీలో ఈ జిల్లాలకు ఫ్లాష్ ఫ్లడ్స్ ముప్పు

### - వాతావరణ శాఖ తీవ్రహెచ్చరిక..!!

ఏపీలో పలు ప్రాంతాల్లో కుండపోత కురుస్తోంది. పలు ప్రాంతాల్లో వాగులు పొంగాయి. రహదారుల మీద వరద నీరు ప్రవహిస్తోంది. భారీ వర్షాలకు పలు ప్రాంతాలు నీట మునిగాయి. ప్రమాదకర ప్రవాహాలకు అనేక గ్రామాల మధ్య రాకపోకలు స్తంభించాయి. కాగా, రాగల 24 గంటల్లో పలు జిల్లాల్లో భారీ వర్షాలు... ఫ్లాష్ ఫ్లడ్స్ ముప్పు ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. దీంతో, ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తం అయింది.ఏపీలో పలు జిల్లాలకు వాతావరణ శాఖ తాజా అలర్ట్ జారీ చేసింది. రాగల 24 గంటల్లో తూర్పు గోదావరి, గుంటూరు, కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాలు మరియు యానాం ప్రాంతాలల్లో ఆకస్మిక వరదల ప్రమాద సూచికను భారత వాతావరణ శాఖ సూచిస్తోంది. మరోవైపు బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం రేపు బలపడి సుస్పష్ట అల్పపీడనంగా మారే అవకాశం కనిపిస్తోంది. ప్రస్తుతం పశ్చిమ మధ్య -వాయవ్య బంగాళాఖాతంలో అల్పపీడనం స్థిరంగా కొనసాగుతోంది. ఈ ప్రభావంతో రాగల వారం పాటు కోస్తాంధ్రలో వర్షాలు పడే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ రోజు (గురువారం) శ్రీకాకుళం, మన్యం, అల్లూరి, విజయనగరం, నంద్యాల, పల్నాడులకు ఎల్లో ఎలెర్ట్ జారీ చేసారు. గడిచిన 24 గంటల్లో ఏలూరులో 22 సెం.మీ, ముమ్మిడివరం 18, అమలాపురంలో 13 సెం.మీ అత్యధిక వర్షపాతం నమోదైంది.

## యువ పర్వతారోహకుడు భూక్యా యశ్వంత్‌కు సంపంగి గ్రూప్ ఆర్థిక సాయం

జూబ్లీహిల్స్:



మహబూబాబాద్ జిల్లా ఉల్లిపల్లె భుక్యా తండాకు చెందిన ప్రతిభావంతుడైన యువ పర్వతారోహకుడు భూక్యా యశ్వంత్ నాయక్‌కు, హిమాలయ శిఖరారోహణ కోసం కావలసిన పరికరాలు, శిక్షణ, ప్రయాణ ఖర్చుల నిమిత్తం సంపంగి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ శ్రీ రమేష్ సంపంగి గారి ఆధ్వర్యంలో రూ.1 లక్ష ఆర్థిక సాయం అందజేశారు.ప్రతిభ, పట్టుదల కలిగిన యువతను ప్రోత్సహించడం సంపంగి గ్రూప్ లక్ష్యం అని సంస్థ ఎమ్.డి & సీఈఓ శ్రీ సురేష్ సంపంగి తెలిపారు. సహాయం పట్ల యశ్వంత్ కృతజ్ఞతలు తెలుపుతూ, దేశానికి గౌరవం తెచ్చేలా కృషి చేస్తానని తెలిపారు.

## వనస్థలిపురంలో అమ్మాయి అదృశ్యం

- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఎస్ఐ గిరీష్ కుమార్



వనస్థలిపురం

తేదీ:14-08-2025 నాడు మధ్యాహ్నం అందాజ 1:10 గంటల సమయంలో ,బోయిని రమేశ్, S/o.నర్సిం హులు,వ యస్సు:23 సంవత్సరాలు, వృత్తి: వ్యవసాయం,R/o.ఇందోలు గ్రామం,కోట్ పల్లి మండల్,వికారాబాద్ జిల్లా, తెలిపిన వివరాల ప్రకారం పిర్యాదుదారుడి కి 2023 సంవత్సరంలో ప్రమీల అనే అమ్మాయి తో వివాహం అయినది,తరువాత అతని భార్య చదువుకుంటాను అని చెప్పి,సహారా స్టేట్స్ దగ్గరలో గల జ్ఞానేశ్వరి హాస్టల్ నందు ఉంటుంది,అయితే తేదీ:14-08-2025 నాడు పిర్యాదుదారుడు తన భార్య కి కాల్ చేయగా,ఆమె ఫోన్ ఎత్తకపోవడంతో ఈ రోజు ఉదయం అందాజ 11:00 గంటల సమయంలో వచ్చి హాస్టల్ దగ్గర చూడగా,అట్టి హాస్టల్ నందు కనిపించలేదు, దాంతో తన భార్యకి కాల్ చేస్తే ఎత్తకపోవడంతో చుట్టూ ప్రక్కల ప్రాంతంలో ,బందువుల దగ్గర ఆచూకీ గురించి వెతుకగా ఎక్కడ ఆచూకీ లబించలేదు, పిర్యాదుదారుడి భార్య యొక్క ఎత్తు:4 అడుగుల 5 అంగుళాలు,రంగు చామన చాయా,తెలుగు మరియు ఇంగ్లీష్ బాష మాట్లాడగలదు అని ఫిర్యాదు చేయగా,ఇట్టి విషయం పై ఎస్ఐ గిరీష్ కుమార్,కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నార్సింగ్- అప్పారోడ్డులో విరిగిపడిన



## బండరాళ్లు.. భారీగా ట్రాఫిక్ జామ్

భారీ వర్షాలతో ట్రాఫిక్ కష్టాలు అనుభవిస్తున్న నగర వాసులు మరోసారి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వరుణుడు కాస్త శాంతించినా ఈసారి ప్రకృతి మరోరూపంలో విజృంభించింది. మంచిరేవుల ప్రాంతంలోని నార్సింగ్ - అప్పా(పోలీస్ అకాడమీ)రోడ్డులో దారికి అడ్డంగా బండరాళ్లు విరిగిపడడంతో భారీగా వాహనాలు నిలిచిపోయాయి. దాంతో ట్రాఫిక్ స్తంభించిపో యింది.పెద్ద పెద్ద బండరాళ్లు మార్గానికి అడ్డుగా ఉండడంతో తమతమ గమ్యానికి వెళ్లాల్సిన వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పరిస్థితి తెలుసుకున్న పోలీసులు రంగంలోకి దిగి.. బండరాళ్లను పక్కకు జరిపి ట్రాఫిక్‌ను క్లియర్ చేసే పనిలో ఉన్నారు. అసలే ట్రాఫిక్‌లో నరకం అనుభవిస్తున్న వాహనదారులకు మరో మూడు రోజులు వాన కష్టాలు తప్పేలా లేవు. ఆగస్టు 15 శుక్రవారం,ఆగస్టు18 శనివారం, ఆగస్టు 17 ఆదివారం అతి భారీ వర్షాల పడే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది.

## హిమాయత్‌సాగర్‌కు పోటెత్తిన వరద.. 8 గేట్లు ఎత్తివేత

హైదరాబాద్: ఎగువన భారీ వర్షాలు కురుస్తుండటంతో హిమాయత్‌సాగర్ జలాశయానికి వరద పోటెత్తింది. దీంతో జలమండలి అధికారులు 8 గేట్లు ఎత్తి మూసీలోకి నీటిని విడుదల చేస్తున్నారు. హిమాయత్‌సాగర్ పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం 2.97 టీఎంసీలు కాగా, 2.64 టీఎంసీల నీరు నిల్వ ఉన్నది. ప్రస్తుతం జలాశయంలోకి 17 వేల క్యూసెక్కుల వరద వస్తుండగా, 7,926 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మూసీ పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. మరికాసేపట్లో మరో రెండు గేట్లను ఎత్తనున్నట్లు తెలుస్తున్నది.ఇక ఉస్మాన్‌సాగర్ జలాశయానికి 4 వేల క్యూసెక్కుల నీరు వస్తున్నది. జలాశయం పూర్తిస్థాయి నీటి నిల్వ 3.90 టీఎంసీలు కాగా, ఇప్పుడు 2.87 టీఎంసీల నీరు ఉన్నది. కాగా, హిమాయత్‌సాగర్ నుంచి నీటిని విడుదల చేయడంతో రాజేంద్రనగర్ వద్ద ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డుపై నుంచి వరద ప్రవహిస్తున్నది. దీంతో అధికారులు రహదారిని మూసివేశారు. రెండు వైపులా బారికేడ్లను ఏర్పాటు చేసి వాహనాలను దారిమళ్లిస్తున్నారు. వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నారు.



since 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com

జనరల్ న్యూస్
GENERAL NEWS

గురువారం,
21-08-2025



**భద్రాచలం వద్ద రెండో హెచ్చరిక జారీ**

**ఛత్తీస్‌గఢ్, ఎపి, ఒడిశాలకు నిలిచిపోయిన**

**రాకపోకలు దుమ్ముగూడెం మండలంలో**

**పలు గ్రామాల్లోకి చేరిన నీరు**

**అధికారులంతా అప్రమత్తంగా ఉండాలి**

**మంత్రులు తుమ్మల, పొంగులేటి ఆదేశం**

# గోదావరి ఉగ్రరూపం

టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :

భద్రాచలం వద్ద గోదావరి ఉగ్రరూపం దాల్చుతోంది. బుధవారం రాత్రి 10 గంటలకు 48 అడుగులకు నీరి చేరడంతో అధికారులు రెండో హెచ్చరికను జారీ చేశారు. దీంతో జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. మంగళవారం రాత్రి నుంచి గోదావరి క్రమేపీ పెరుగుతున్న విష యం తెలిసిందే. బుధవారం ఉదయం 8.15 గంటలకు నీటి మట్టం 43 అడుగులకు చేరడంతో తొలి ప్రమాద హెచ్చరికను జారీచేశారు. అది గంట గంటకు పెరుగుతూ వస్తోంది. గురువారం ఉదయం గోదావరి నిలకడగా ఉండి ఉదయం 10 తరువాత గోదావరి క్రమేపీ తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. రాత్రి 9గంటలకు 1128400 క్యూసెక్కుల నీటి ప్రవాహం వద్ద కన్పించింది. భద్రాచలం దేవస్థానం కళ్యాణకట్ట వరకు వరద చేరుకుంది. దుమ్ముగూడెం మండలం, తురుబాక రోడ్డుపైకి నీళ్ళు వచ్చాయి. చర్ల, వెంకటాపురం, వాజేడు, దుమ్ముగూడెం మండలాలకు రాకపోకలకు నిలిచిపోయాయి. కూనవరం రోడ్డుపైకి నీళ్లు రావడంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రాకపోకలు స్తంభించిపోయాయి. ఎపితో పాటు ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాలకు రాకపోకలు నిలిచిపోయాయి. భద్రాద్రి జిల్లా కలెక్టర్, ఎస్‌పి దుమ్ముగూడెం మండలం, తూరుబాక వద్ద రహదారిపై నిర్మాణంలో ఉన్న బ్రిడ్జ్ పాయింట్‌ను తనిఖీ చేసి, ఒకవేళ గోదావరి ఉధృతి మరింతగా పెరిగినట్లయితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు పలు సూచనలు చేశారు. భద్రాచలం పట్టణవాసులతో పాటు పరిసర లోతట్టు ప్రాంతాల ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలివెళ్లే విధంగా సిద్ధంగా ఉండాలని సూచించారు.గోదావరి నదిలో నీటి మట్టం పెరుగుతుండడంతో అధికార యంత్రాగం అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జిల్లా కలెక్టర్‌తో పాటు అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. అత్యవసర పరిస్థితులలో సహాయక బృందాలు సిద్ధంగా ఉండాలని, గ్రామ స్థాయిలో పరిస్థితిని నిశితంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. ఎగువ నుంచి వరద ఉధృతితో భద్రాచలం వద్ద రెండో ప్రమాద హెచ్చరిక దిశగా గోదావరి వరద ప్రవాహం ఉండటంతో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అప్రమత్తంగా ఉండాలని అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశాలు జారీ చేశారు. భద్రాచలం రామాలయం వద్ద కరకట్ట స్లూయిస్ లీకేజీలు లేకుండా సుభాస్‌నగర్ కాలనీ వైపు వరద నీరు భద్రాచలం పట్టణంలోకి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, గత వరదల అనుభవాలు దృష్టిలో పెట్టుకుని ఇరిగేషన్ రెవెన్యూ, పంచాయతీరాజ్ సిబ్బంది సన్నద్ధంగా ఉండాలని తెలిపారు.

## పులివెందుల ఫలితం పై పవన్ మౌనం!?

అమరావతి: ఏపీలో పులివెందుల ఫలితం సంచలనంగా మారింది. దశాబ్దాల కాలంగా వైఎస్ కుటుంబానికి కంచుకోటగా ఉన్న పులివెందులలో టీడీపీ విజయం సాధించింది. గెలిచింది జెడ్పీటీసీ బై పోల్ అయినా..టీడీపీ ఈ విజయాన్ని బాగా ఆస్వాదిస్తోంది. జగన్ ను సొంత నియోజకవర్గంలో ఓడించాలి అనే లక్ష్యాన్ని టీడీపీ సాధించింది. అయితే.. ఇది కూటమి విజయమా.. టీడీపీ గెలుపా అనేది ఆసక్తి కర చర్చగా మారుతోంది. పులివెందుల ఎన్నిక ప్రారంభం నుంచి ఫలితాలు వచ్చినా ఇప్పటి వరకు పవన్ స్పందించలేదు. బీజేపీ మూడ్ ఏంటి.. ఏం జరుగుతోంది. జగన్ ఇలాకాలో టీడీపీ విజయం సాధించింది. పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పీటీసీలను సొంతం చేసుకుంది. ఈ ఎన్నికల్లో గెలుపు కోసం తొలి నుంచి టీడీపీ, వైసీపీ హోరా హోరీగా తలపడ్డాయి. పోలింగ్ నాడే వైసీపీ చేతులెత్తేసింది. పరోక్షంగా టీడీపీ గెలుపు ఖాయమనే సంకేతాలు ఇచ్చింది. అసలు ఎన్నికలు ప్రజాస్వామ్య బద్దంగా జరగలేదని వైసీపీ ఆరోపిస్తోంది. అసలైన ప్రజస్వామ్యం పులివెందులలో ఈ ఎన్నిక సమయంలోనే కనిపించిందని టీడీపీ వాదిస్తోంది. ఇక, ఫలితాల్లో టీడీపీ ఏకపక్షంగా విజయం సాధించింది. వైసీపీ ని డిపాజిట్ రాకుండా ఓడించాలనే లక్ష్యం నెరవేరింది. ఈ ఎన్నికలో టీడీపీకి 6735 ఓట్లు వచ్చాయి. వైసీపీ అభ్యర్థి హేమంత్ రెడ్డికి కేవలం 683 ఓట్లు వచ్చాయి. అదే విధంగా ఒంటిమిట్ట జడ్పీటీసీ ఎన్నికలోనూ తెలుగుదేశం పార్టీ విజయం సాధించింది. రెండు రౌండ్లలో కలిపి వైసీపీ అభ్యర్థి సుబ్బారెడ్డికి – 6351 రాగా.. టీడీపీ అభ్యర్థి ముద్దుకృష్ణారెడ్డికి – 12505 వచ్చాయి. ఫలితంగా టీడీపీ 6154 ఓట్ల మెజార్టీతో గెలిచింది. ఇక.. ఈ రెండు ఎన్నికల్లో కూటమిగా కంటే.. టీడీపీ సింగిల్ గానే పోటీ చేసినట్లుగా స్పష్టం అవుతోంది. ఎన్నికల షెడ్యూల్ విడుదల అయిన సమయం నుంచి బీజేపీ.. జనసేన ఎక్కడా ప్రత్యక్షంగా జోక్యం చేసుకోలేదు. కడప జిల్లాకు చెందిన బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి మాత్రం పులివెందుల ఎన్నికలో కీలకంగా వ్యవహరించారు. ఆయన మినహా పార్టీ అగ్ర నేతలు ఎక్కడా స్పందించలేదు. అదే విధంగా జనసేన నేతలు ఈ ఎన్నికల కోసం యాక్టివ్ గా కనిపించలేదనే వాదన ఉంది. పులివెందుల, ఒంటిమిట్ట ఎన్నికల ప్రారంభం నుంచి పవన్ తో సహా జనసేన నేతలు ఎవరూ ఎక్కడా జోక్యం చేసుకున్నట్లు కనిపించలేదు.

## రాందేవ్ బాబాకు సుప్రీంలో ఊరట..!

**ఐఎంఏ కేసులో కీలక నిర్ణయం..!**

అమరావతి,ఆగస్టు-14: ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ)తో సాగుతున్న పోరాటంలో యోగా గురు రాందేవ్ బాబాకు చెందిన పతంజలి సంస్థకు సుప్రీంకోర్టులో ఎట్టకేలకు ఊరట లభించింది. గతంలో అల్లోపతి మందుల్ని వాడొద్దని, తన పతంజలి ఉత్పత్తుల్నే వాడాలంటూ దేశవ్యాప్తంగా డాక్టర్లను తప్పుబట్టేలా పతంజలి రూపొందించిన యాడ్స్ పై ఐఎంఏ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ మేరకు ఐఎంఏ పిటిషన్ పై పలుమార్లు విచారణ జరిపిన సుప్రీంకోర్టు.. పలు సందర్భాల్లో వేర్వేరు ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఇక ఈ కేసులో తదుపరి ఉత్తర్వులు జారీ చేయకుండా విచారణను ముగిస్తున్నట్లు సుప్రీంకోర్టు తెలిపింది. ఈ వ్యవహారంలో పిటిషనర్లకు ఏమైనా అభ్యంతరాలు ఉంటే హైకోర్టుల్ని ఆశ్రయించవచ్చని వెసులుబాటు ఇచ్చింది. ఇప్పటికే తాము ఇచ్చిన పలు ఉత్తర్వుల వల్ల పిటిషనర్ల లక్ష్యం నెరవేరినట్లు భావిస్తున్నట్లు సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. అందుకే కేసు విచారణను ఇంతటితో ముగిస్తున్నట్లు తెలిపింది. గతేడాది ఫిబ్రవరిలో ఐఎంఏ దాఖలు చేసిన పిటిషన్ పై విచారణ జరిపిన సుప్రీంకోర్టు.. రాందేవ్ బాబాతో పాటు పతంజలి సంస్థ నడుపుతున్న ఆచార్య బాలకృష్ణపైనా కోర్టు ధిక్కార చర్యలు చేపట్టింది. అయితే వారు బేషరతుగా క్షమాపణలు చెప్పడంతో ఆ తర్వాత సుప్రీంకోర్టు వాటిని ఉపసంహరించుకుంది. కానీ కేసు మాత్రం ఇంకా కొనసాగుతోంది. దీంతో ఇవాళ సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. దీంతో సుప్రీంకోర్టులో పతంజలి సంస్థతో పాటు రాందేవ్ బాబాకూ ఊరట దక్కినట్లయింది.

## ఒంటిమిట్టలోనూ వైసీపీ చిత్తు..!

**టీడీపీకి మరో భారీ విజయం..!**

అమరావతి,ఆగస్టు-14:ఏపీలోని ఉమ్మడి కడప జిల్లాలో రెండు జడ్పీటీసీ స్థానాలకు జరిగిన ఉపఎన్నికల్లోనూ విపక్ష వైసీపీ చిత్తుగా ఓడిపోయింది. ఉదయం వెలువడిన కడప జిల్లా పులివెందుల జడ్పీటీసీ స్థానం ఫలితాల్లో టీడీపీ అభ్యర్థి మారెడ్డి లతారెడ్డి ఆరు వేల ఓట్లకు పైగా తేడాతో ఘన విజయం సాధించగా.. ఒంటిమిట్టలోనూ అదే ఫలితం రిపీట్ అయింది. ఇక్కడా టీడీపీ అభ్యర్థి ముద్దు కృష్ణారెడ్డి 6154 ఓట్ల భారీ తేడాతో వైసీపీ అభ్యర్థి ఇరగంరెడ్డి సుబ్బారెడ్డిని చిత్తు చేశారు. ఒంటిమిట్ట జడ్పీటీసీ స్థానానికి మొన్న జరిగిన ఉపఎన్నికలో టీడీపీ అభ్యర్థి ముద్దు కృష్ణారెడ్డికి 12505 ఓట్లు రాగా... వైసీపీ అభ్యర్థి ఇరగం సుబ్బారెడ్డికి 6351 ఓట్లు వచ్చాయి. దీంతో టీడీపీ అభ్యర్థి ముద్దు కృష్ణారెడ్డి 6267 ఓట్ల తేడాతో ఘన విజయం నమోదు చేసుకున్నారు. దీంతో ఉమ్మడి కడప జిల్లాలోని రెండు జడ్పీటీసీ ఉపఎన్నికల్లోనూ వైసీపీకి ఘోర పరాజయాలు ఎదురైనట్లయింది. ఈ రెండు ఫలితాలతో టీడీపీ శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నాయి. 25 వేల ఓట్లకు పైగా ఉన్న రాజంపేట జిల్లా ఒంటిమిట్ట జడ్పీటీసీ స్థానం ఉపఎన్నికను వైసీపీ, టీడీపీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. అయితే పులివెందులతో పోలిస్తే ఒంటిమిట్టలో స్థానిక నేత అయిన ఇరగం సుబ్బారెడ్డి పోటీ వైసీపీకి కాస్త పరువు కాపాడింది. పులివెందుల జడ్పీ ఉపఎన్నికలో డిపాజిట్ కోల్పోయిన వైసీపీ.. ఒంటిమిట్టలో మాత్రం మెరుగ్గా ఓట్లు తెచ్చుకుని పరువు కాపాడుకుంది.తద్వారా పులివెందుల కంటే ఒంటిమిట్టలో ఓటమే ఇప్పుడు వైసీపీకి కాస్త ఊరటనిచ్చేలా ఉంది. మరోవైపు పులివెందుల తరహాలోనే ఒంటిమిట్ట ఉప ఎన్నికల పోలింగ్ లోనూ వైసీపీ, టీడీపీ శ్రేణుల మధ్య ఘర్షణలు, పోలింగ్ బూత్ లలోకి ఓటర్లు రానివ్వకుండా పోలీసులు అడ్డుకోవడం జరిగాయి. దీనిపై వైసీపీ హైకోర్టును ఆశ్రయించినా, ఈసీని ఆశ్రయించినా ఊరట మాత్రం దక్కలేదు. ఈ లోపు ఎన్నికల పోలింగ్ పూర్తి కావడం, ఓట్ల లెక్కింపు జరిగి ఫలితాలు ప్రకటించడం కూడా పూర్తయిపోయింది. దీంతో ఈ ఫలితాలపై వైసీపీ న్యాయపోరాటం ఎలా ఉండబోతోందన్నది చూడాల్సి ఉంది.

## టీజీఎస్‌ఆర్టీసీ బస్సుల్లో ఛార్జీలు భారీగా తగ్గింపు: రూట్ ఇదే

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కొత్త పుంతలు తొక్కుతోంది. ప్రయాణికులను ఆకట్టుకునే క్రమంలో పలు కీలక నిర్ణయాలను తీసుకుంటోంది. బంపర్ ఆఫర్లను ప్రకటిస్తోంది. పండగ సీజన్లల్లో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించిన వారికి నగదు బహుమతులను అందజేయడం వంటి పథకాలతో ఆక్యుపెన్సీ రేషియో భారీగా పెంచుకుంటోంది. అదే సమయంలో మరో ఆఫర్‌ను తెర మీదికి తీసుకొచ్చింది. ప్రయాణ ఛార్జీలో 20 నుంచి 25 శాతం డిస్కౌంట్‌ను ప్రకటించింది. హైదరాబాద్ నుంచి బెంగళూరు మధ్య రాకపోకలు సాగించే టీజీఎస్‌ఆర్టీసీ బస్సుల్లో ఈ డిస్కౌంట్ వర్తిస్తుంది. ప్రస్తుతం ఈ రెండు నగరాల మధ్య వివిధ రకాల బస్ సర్వీసులు అందుబాటులో ఉంటోన్నాయి. సూపర్ లగ్జరీ, రాజధాని, లహరి ఏసీ స్లీపర్ కమ్ సీటర్, లహరి నాన్ ఏసీ సీటర్ కమ్ స్లీపర్, లహరి ఏసీ స్లీపర్ బస్సులు హైదరాబాద్– బెంగళూరు మధ్య రాకపోకలు సాగిస్తోన్నాయి. జహీరాబాద్, వరంగల్, ఖమ్మం, మియాపూర్, పికెట్, నిజామాబాద్ వంటి డిపోల నుంచ మొత్తం 24కు పైగా సర్వీసులు ఈ రెండు నగరాల మధ్య నిత్యం ప్రయాణికులకు సేవలను అందిస్తోన్నాయి. వీటిల్లో సూపర్ లగ్జరీ, లహరి ఏసీ బస్సుల్లో ఛార్జీలను తగ్గించింది. సూపర్ లగ్జరీలో ప్రస్తుతం అమలులో ఉన్న ఛార్జీలో 20 శాతం, లహరి ఏసీ బస్ సర్వీసుల్లో 25 శాతం మేర తగ్గించినట్లు టీజీఎస్‌ఆర్టీసీ యాజమాన్యం వెల్లడించింది. ఒక్కో టికెట్ మీద 100 నుంచి 150 రూపాయలకు పైగా తగ్గింపు లభిస్తుంది. తమ అధికారిక వెబ్ సైట్ %ట్టజూ://ఞఞఞ.ౡరంతీఎఐం.ఱఐ% ద్వారా ప్రయాణికులు టికెట్లను బుక్ చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్ విజ్ఞప్తి చేశారు.



## ఎరువులను అధిక ధరలకు అమ్మితే చట్టపరమైన చర్యలు

**మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు**

**స్వర్ణ విజయ్ చంద్ర**

టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్

ఎరువులు ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే అమ్మాలని, అధిక ధరలకు విక్రయిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు స్వర్ణ విజయ్ చంద్ర అన్నారు. మండల పరిధిలోని రావినూతల గ్రామంలో ఎరువుల దుకాణాలను ఆయన బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే రైతులకు యూరియా అమ్మాలని ఎరువుల దుకాణదారులకు ఆదేశించారు. అనంతరం ఎరువుల దుకాణాలలో, ఎరువుల నిల్వలు, స్టాక్ రిజిస్టర్లు, సేల్ రిజిస్టర్లు, బిల్ పుస్తకాలు, పాస్ మిషన్ పరిశీలించారు. ఎరువుల కృత్రిమ కొరతను సృష్టించకుండా రైతులకు సరిపడా ఎరువులను అందించాలన్నారు. రైతులకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయని, ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. రైతులు యూరియాను అవసరం మేరకు మాత్రమే కొనుగోలు చేసుకోవాలని, అలాగే యూరియాను ఒకేసారి కాకుండా దఫ దఫాలుగా వినియోగించడం ద్వారా మంచి ఫలితాలు పొందవచ్చు. అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పసునూరి వినయ్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి గోగుల హరికృష్ణ ఎరువుల దుకాణాల యజమానులు చన్నా సుధీర్ పాల్గొన్నారు.



## పులివెందుల, ఒంటిమిట్ట ఎన్నికలపై తేల్చేసిన హైకోర్టు- సంచలన నిర్ణయం..!

అమరావతి ఏపీలో తాజాగా నిర్వహించిన పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఎన్నికలపై వైసీపీ అభ్యర్థులు దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ జరిపిన హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఇవాళ ఈ రెండు స్థానాల్లో ఉప ఎన్నికల ఓట్ల లెక్కింపు జరిగి ఫలితాలు కూడా వెలువడ్డ వేళ వాటిని బాయ్ కాట్ చేసిన వైసీపీ.. హైకోర్టును ఆశ్రయించింది. వైసీపీ దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ జరిపిన హైకోర్టు కొద్దిసేపటి క్రితం తీర్పు ఇచ్చింది. ఇవాళ వెలువడిన ఫలితాల నేపథ్యంలో ఈ తీర్పు ప్రాధాన్యం సంతరించుకుంది. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ స్థానాల్లో మొన్న జరిగిన ఉపఎన్నికల్లో అక్రమాలు చోటు చేసుకున్నాయని, పోలీసుల సాయంతో అధికార పార్టీ ఏకపక్షంగా ఈ ఎన్నికలను తమవైపుకు తిప్పుకుందని, కాబట్టి వీటిని రద్దు చేసి రీపోలింగ్ నిర్వహించాలని కోరుతూ ఇరు సీట్లలో అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు పులివెందుల అభ్యర్థి తుమ్మల హేమంత్ రెడ్డి, ఒంటిమిట్ట అభ్యర్థి ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి దాఖలు చేసిన పిటిషన్లను విచారించిన హైకోర్టు వాటిని తోసిపుచ్చింది. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ స్థానాల్లో రీపోలింగ్ పై తుది నిర్ణయం ఈసీ చేతుల్లోనే ఉంటుందని హైకోర్టు పిటిషనర్లు అయిన వైసీపీ అభ్యర్థులకు తేల్చిచెప్పేసింది. కాబట్టి ఈసీ నిర్ణయాల్లో జోక్యం చేసుకోలేమని ఏపీ హైకోర్టు తెలిపింది. దీంతో ఇవాళ ఈ రెండు సీట్లలో ఓటమి పాలైన వైసీపీ అభ్యర్థులకు హైకోర్టు నిర్ణయం మరో షాకిచ్చినట్లయింది. ఈ నేపథ్యంలో వైసీపీ వీటిపై సుప్రీంకోర్టును ఆశ్రయిస్తుందా లేదా అనేది చూడాల్సి ఉంది. పులివెందుల జడ్పీటీసీ స్థానం పరిధిలో 15 పోలింగ్ బూత్ లలో, ఒంటిమిట్టలోని 30 పోలింగ్ కేంద్రాల్లో రీపోలింగ్ కోరుతూ వైసీపీ ఈ పిటిషన్లు దాఖలు చేసింది. ఈ లంచ్ మోషన్ పిటిషన్ పై విచారణ జరిపిన హైకోర్టు.. ఈసీ ఇప్పటికే అభ్యంతరాలపై కొన్ని బూత్ ల్లో రీపోలింగ్ నిర్వహించినందున తాము జోక్యం చేసుకోలేమని తెలిపింది. ఈసీ కూడా రీపోలింగ్ విషయంలో ఇప్పటికే వైసీపీ నేతలకు తేల్చిచెప్పేసింది.

## భారత్‌తో శత్రుత్వం అమెరికాకే చేటు!

అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారతదేశంపై అనుసరించిన విధానాలపై ఆయన మాజీ జాతీయ భద్రతా సలహాదారు జాన్ బోల్టన్ చేసిన విమర్శలు ప్రస్తుతం అమెరికాలో చర్చనీయాంశంగా మారాయి. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నదనే కారణంతో భారతదేశంపై ట్రంప్ విధించిన అదనపు సుంకాలను బోల్టన్ తీవ్రంగా ఖండించారు. ఈ చర్యలు అంతర్జాతీయ వాణిజ్య నియమాలకు విరుద్ధమని, అన్యాయమని ఆయన పేర్కొన్నారు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారతదేశంపై అనుసరించిన విధానాలపై ఆయన మాజీ జాతీయ భద్రతా సలహాదారు జాన్ బోల్టన్ చేసిన విమర్శలు ప్రస్తుతం అమెరికాలో చర్చనీయాంశంగా మారాయి. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నదనే కారణంతో భారతదేశంపై ట్రంప్ విధించిన అదనపు సుంకాలను బోల్టన్ తీవ్రంగా ఖండించారు. ఈ చర్యలు అంతర్జాతీయ వాణిజ్య నియమాలకు విరుద్ధమని, అన్యాయమని ఆయన పేర్కొన్నారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నదనే సాకుతో భారతదేశంపై 25% అదనపు టారిఫ్ విధించడం, దాన్ని 50%కి పెంచడం సరైన నిర్ణయం కాదని బోల్టన్ పేర్కొన్నారు. ఈ చర్య అంతర్జాతీయ వాణిజ్య నియమాలకు విరుద్ధమని, ఇది భారత్‌కు అన్యాయం అని ఆయన అభిప్రాయపడ్డారు.చైనా విషయంలో ఇంత కఠినమైన సుంకాలు ఎందుకు విధించలేదని బోల్టన్ ప్రశ్నించారు. ఇది ట్రంప్ పరిపాలనలో అనుసరించిన ద్వంద్వ ప్రమాణాలను సూచిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. బోల్టన్ తన వ్యాఖ్యలలో, భారతదేశంపై ట్రంప్ చర్యల వల్ల అమెరికాపై భారతదేశ నమ్మకాన్ని తిరిగి పొందడం చాలా కష్టమని అభిప్రాయపడ్డారు. చైనా పెరుగుతున్న ఆధిపత్యాన్ని ఎదుర్కోవడానికి భారతదేశం వంటి భాగస్వామిని దూరం చేసుకోవడం అమెరికాకు మంచిది కాదని ఆయన హెచ్చరించారు. ఈ ఆర్థిక ఒత్తిడులు భవిష్యత్తులో రెండు దేశాల మధ్య సంబంధాలను దెబ్బతీస్తాయని, ఇది అమెరికా జాతీయ ప్రయోజనాలకు విరుద్ధమని బోల్టన్ పేర్కొన్నారు.

## వాహనదారులపై పన్ను మోత - ప్రభుత్వం తాజా ఉత్తర్వులు..!!

హైదరాబాద్,: రవాణా శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. వాహనదారులు చెల్లించే లైఫ్ ట్యాక్స్‌ను రవాణా శాఖ పెంచింది. ఖరీదైన వాహనాలపై ఒకటి నుంచి ఆరు శాతం వరకు పెంచింది. ఇతర రాష్ట్రాల్లో రిజిస్టరై తర్వాత తెలంగాణకు బదిలీ చేసిన పాత వాహనాల రిజిస్ట్రేషన్ ఫీజులను కూడా వాటి విలువను బట్టి 1 నుంచి 6 శాతం వరకు పెంచారు. ఈ మేరకు రవాణా శాఖ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వుల్లో ప్రభుత్వం వాహనాల శ్లాబులను వెల్లడించింది.కొత్తగా వ్యక్తిగత ద్విచక్ర వాహనాలు, కార్లను కొనుగోలు చేసేటప్పుడు వాహనదారులు చెల్లించే లైఫ్ ట్యాక్స్‌ను రవాణా శాఖ పెంచింది. ప్రభుత్వ తాజా నిర్ణయం మేరకు ద్విచక్ర వాహనాల శ్లాబులు రెండు నుంచి నాలుగుకు, కార్లు, జీపుల శ్లాబులు నాలుగు నుంచి ఐదుకు పెరిగాయి. ఫ్యాన్సీ నంబర్ల ఫీజులు సైతం భారీగా పెరిగాయి. కార్ల ఎక్స్‌షోరూం ధర రూ.10 లక్షల కంటే తక్కువగా ఉంటే దానిపై అదనంగా ఎలాంటి భారం పడదు. రూ.10 – 20 లక్షలు దాటితే ఒక శాతం, రూ.50 లక్షలు దాటితే 2 శాతం అదనంగా చెల్లించాలి. కంపెనీలు, సంస్థలకు సంబంధించి 10 సీట్లలోపు వాహనాల ధర గతంలో రూ.20 లక్షలకు పైగా ఉంటే లైఫ్ ట్యాక్స్ 20 శాతం ఉండేది. ఇప్పుడు ఆ శ్లాబును రెండుగా మార్పు చేస్తూ ఉత్తర్వుల్లో స్పష్టత ఇచ్చారు.అదే విధంగా రూ.20–50 లక్షల వాహనాలకు 22 శాతం, రూ.50 లక్షలకు దాటితే 25 శాతం కట్టాలి. దీంతో పాటుగా ఫ్యాన్సీ (స్పెషల్ రిజర్వు) నంబర్ల ధరల్ని పెంచుతూ రవాణా శాఖ ప్రిలిమినరీ నోటిఫికేషన్ జారీ చేసింది. గతంలో ఐదు శ్లాబులు ఉండగా, ఇప్పుడు ఏడుకు పెంచింది. గతంలో 9999 నంబర్‌కావాలంటే కనీసం రూ.50 వేల కంటే ఎక్కువ ధరను కోట్‌చేయాల్సి వచ్చేది. ఇప్పుడు రూ.1.50 లక్షలు చెల్లించాల్సి ఉంటుంది. ఫ్యాన్సీ నంబర్లకు గతంలో 5 శ్లాబులు ఉండేవి. అవి రూ.50 వేలు, రూ.30 వేలు, రూ.20 వేలు, రూ.10 వేలు, రూ.5 వేలు. వాటిని ఏడుకు పెంచారు. ఇక, కొనుగోలు చేసే ద్విచక్ర వాహనం ఎక్స్ షోరూం ధర రూ.లక్షలోపు ఉంటే అదనంగా ఎలాంటి భారం ఉండదు. ధర రూ.లక్ష దాటితే 3 శాతం, రూ.రెండు లక్షలు దాటితే 6 శాతం లైఫ్ ట్యాక్స్ పెరిగింది. ఈ మేరకు ప్రభుత్వం తన ఉత్తర్వుల్లో పెరిగిన పన్నుల వివరాలను వెల్లడించింది.




**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999